షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1st Year Happy Work Anniversary.
Good for Health
Best for Readers
సంపుటి : 2 సంచిక : 151 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 15 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు
VOLUME : 02 ISSUE : 151 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tushday 15 April 2025 PAGES : 8 PRICE : 3/-

## అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనను
# మళ్లీ ప్రారంభిస్తాం



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 14)

పొన్నెకల్లు: అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు."కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేడ్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేడ్కర్ పొందుపరిచారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా. దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు. పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ చేసింది" అని చంద్రబాబు తెలిపారు. అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేడ్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. "విదేశీ విద్యాదీవెన కోసం గతంలో రూ.467 కోట్లు ఖర్చు చేశాం. కానీ, వైకాపా హయాంలో కేవలం 437 మందికే అవకాశం కల్పించారు. ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం.సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు మిగతా 2లో

## ఏపీ మద్యం కుంభకోణం

**ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డి**
**సిట్ విచారణకు పలుమార్లు గైర్హాజరు, ప్రస్తుతం పరారీ**
**హైదరాబాద్‌లో కసిరెడ్డి కోసం 10 ప్రత్యేక సిట్ బృందాల గాలింపు**
**అరేటా హాస్పిటల్, కసిరెడ్డి నివాసం, కార్యాలయాల్లో విస్తృత సోదాలు**
**కుటుంబ సభ్యులు, సన్నిహితుల ద్వారా ఆచూకీ గుర్తించే ప్రయత్నం**

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 14)



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి కోసం ఏపీ పోలీసుల ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గాలింపును తీవ్రతరం చేసింది. ఈ క్రమంలో సిట్ అధికారులు హైదరాబాద్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా కసిరెడ్డికి సంబంధం ఉన్నట్లు భావిస్తున్న ప్రదేశాల్లో విస్తృత సోదాలు నిర్వహిస్తున్నారు.మద్యం కుంభకోణం దర్యాప్తులో భాగంగా రాజ్ కసిరెడ్డి మిగతా 2లో

## 23వ లా కమిషన్ ఛైర్మన్‌గా జస్టిస్ దినేశ్ మహేశ్వరి

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 14)




సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ దినేశ్ మహేశ్వరి లా కమిషన్ ఛైర్మన్‌గా నియమితులయ్యే అవకాశమున్నట్లు సమాచారం. 23వ లా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా ఆయన నియామకానికి సంబంధించి ఈ వారంలోనే లాంఛనంగా నోటిఫికేషన్ వెలువడొచ్చని భావిస్తున్నారు. గతేడాది సెప్టెంబరు రెండో తేదీన 23వ లా కమిషన్ మూడేళ్ల కాలపరిమితితో మిగతా 2లో

## శ్రీవారి ప్రసాదాల నాణ్యతపై ఎల్వీ సుబ్రహ్మణ్యం ప్రశంసలు

**తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం.**
**టీటీడీ ప్రసాదాల నాణ్యత, రుచి గణనీయంగా మెరుగుపడ్డాయని కొనియాడారు.**
**ప్రత్యేకించి లడ్డూ ప్రసాదం నాణ్యతపై ప్రత్యేక ప్రశంస.**
**ప్రసాదాల నాణ్యత పెంపునకు కృషి చేస్తున్న అధికారులకు అభినందనలు.**
**గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ సేవలను స్మరించుకున్న వైనం**

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 14)

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో భక్తులకు అందిస్తున్న ప్రసాదాల నాణ్యత, రుచి ఇటీవల కాలంలో ఎంతో మెరుగుపడిందని మాజీ ఐఏఎస్ అధికారి, రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం ప్రశంసించారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.స్వామివారి దర్శనం అద్భుతంగా జరిగిందని మిగతా 2లో

## రూ.10 లక్షల కోట్లతో రహదారుల అభివృద్ధి

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 14)



ఢిల్లీ: దేశవ్యాప్తంగా రహదారుల అభివృద్ధికి వచ్చే రెండేళ్లలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇందులో భాగంగా ప్రధానంగా ఈశాన్య భారత్‌లో రోడ్ల విస్తరణపై దృష్టి సారించనున్నట్లు చెప్పారు. అమెరికా రోడ్లకు దీటుగా ఆ ప్రాంతంలో రహదారులను తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. 'పీటీఐ' వార్తాసంస్థతో ముఖాముఖిలో తాజాగా ఆయన ఈ మేరకు పలు అంశాలపై మాట్లాడారు. "ప్రపంచంలోని అత్యుత్తమ మౌలిక సదుపాయాలకు సరితూగేలా మన దేశంలో మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని మేం కృషి చేస్తున్నాం. మిగతా 2లో

## రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌కు బాబు, పవన్ నివాళులు

**అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామన్న ఏపీ సీఎం చంద్రబాబు**
**సమసమాజ స్థాపన చేయాలనే తపనతో అంబేద్కర్ రాజ్యాంగ రూపకల్పన యజ్ఞం చేపట్టారన్న పవన్**



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 14)

కూటమి పాలనలో ఆయా వర్గాలకు భరోసా కల్పిస్తామని హామీ నేడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి. దేశ వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు నివాళులర్పిస్తూ ట్వీట్లు చేశారు."ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది" అని భారతరత్న డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ అన్నారని, ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషి చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామన్నారు.భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, స్వాతంత్రోద్యమ వీరుడిగా... ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని, దళితాభ్యుదయానికి మిగతా 2లో

## వక్ఫ్ రూల్స్‌ను కాంగ్రెస్ తమ స్వార్థానికి మార్చేసింది

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 14)



వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు.హరియాణాలోని హిస్సార్ విమానాశ్రయ ప్రారంభోత్సవంలో ప్రధాని మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్‌ను గుర్తుచేసుకుంటూ.. ఆయన పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నాయన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి మిగతా 2లో

## కేంద్రంతో చంద్రబాబు సఖ్యత...
### రాజ్‌దీప్ సర్దేశాయ్ కీలక విశ్లేషణ

**మోదీ విమర్శకుల నుంచి మిత్రులుగా మారిన బాబు, నితీశ్.**
**రాజకీయ మనుగడ, అవసరాలే వైఖరి మార్పునకు కారణమన్న సర్దేశాయ్**
**ఏపీ ప్రయోజనాల కోసం కేంద్రంతో బాబు 'లావాదేవీల' బంధం**
**వ్యక్తిగత మనుగడకే నితీశ్ ప్రాధాన్యం**
**సిద్ధాంతాల స్థానంలో అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారన్న సర్దేశాయ్**

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 14)



ప్రధాని నరేంద్ర మోదీ పట్ల గతంలో తీవ్ర విమర్శనాత్మక వైఖరి అవలంబించిన ఏపీ సీఎం చంద్రబాబు, బీహార్ సీఎం నితీశ్ కుమార్ లు ప్రస్తుతం ఆయనకు సన్నిహిత మిత్రులుగా మారారని, దీని వెనుక వారి రాజకీయ అవసరాలే ప్రధాన కారణమని ప్రముఖ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్ విశ్లేషించారు. మిగతా 2లో

## వక్ఫ్ చట్ట సవరణపై ఏపీలో భగ్గుమన్న నిరసనలు...

**పలు జిల్లాల్లో ముస్లింల ఆందోళన**
**వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్‌లో నిరసనలు**
**కడప, నెల్లూరు, విజయనగరంలో ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు**
**సవరణ బిల్లును 'నల్ల చట్టం'గా అభివర్ణిస్తూ ఉపసంహరించుకోవాలని డిమాండ్**
**వక్ఫ్ ఆస్తుల అన్యాక్రాంతానికి, స్వయంప్రతిపత్తి హననానికి కుట్ర అని ఆరోపణలు**
**దేశవ్యాప్త ఆందోళనల కొనసాగింపుగా ఏపీలోనూ నిరసన కార్యక్రమాలు**




(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 14)

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై దేశవ్యాప్తంగా వ్యక్తమవుతున్న వ్యతిరేకత తాజాగా ఆంధ్రప్రదేశ్‌కు విస్తరించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ముస్లిం సంఘాలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. కడప, నెల్లూరు, విజయనగరం జిల్లాల్లో భారీ ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించి, బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశాయి.కడప జిల్లా వేంపల్లిలో ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసి) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ జరిగింది. స్థానిక మర్కస్ మసీదు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ఈ ర్యాలీలో పాల్గొన్నవారు, వక్ఫ్ సవరణ బిల్లును మిగతా 2లో

మొదటి పేజీ తరువాయి

## అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనను
# మళ్లీ ప్రారంభిస్తాం







పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం. ప్రపంచంలో చాలా మంది తెలుగువారు ఉన్నారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. మార్గదర్శి, బంగారు కుటుంబంలో అందరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చాం. ప్రైవేటు భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పనిచేస్తున్నాం. పొన్నెకల్లులో ఇంకా 300 మందికి మరుగుదొడ్లు లేవు, 6 నెలల్లో నిర్మిస్తాం. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం" అని చంద్రబాబు అన్నారు.

**2019-24 మధ్య భయంకర రాజకీయాన్ని చూశా**

ఎప్పుడూ చూడని భయంకర రాజకీయాన్ని 2019-24 మధ్య చూశానని సీఎం చంద్రబాబు అన్నారు. చివరకు తాను కూడా బయటకు రాలేని పరిస్థితి కల్పించారని ధ్వజమెత్తారు. జగన్ హెలికాప్టర్‌లో వస్తుంటే కిందనున్న చెట్లను నరికివేశారని గుర్తు చేశారు. ప్రజల అభిమానంతో తెదేపా తరఫున 94శాతం అభ్యర్థులు గెలిచారని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం తమదని చంద్రబాబు తెలిపారు.

## ఏపీ మద్యం కుంభకోణం

పాత్ర కీలకమని సిట్ అధికారులు ముందునుంచీ భావిస్తున్నారు. ఈ కేసు విచారణకు హాజరు కావాలంటూ గతంలోనే ఆయనకు నోటీసులు జారీ చేసినప్పటికీ, కసిరెడ్డి స్పందించలేదని, విచారణకు గైర్హాజరై తప్పించుకు తిరుగుతున్నారని సిట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ కుంభకోణం వెనుక ఉన్న మరింత మంది కీలక వ్యక్తుల వివరాలు రాబట్టాలంటే కసిరెడ్డి విచారణ అత్యంత ముఖ్యమని దర్యాప్తు అధికారులు నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో మొత్తం 10 ప్రత్యేక సిట్ బృందాలు ఈ గాలింపు చర్యల్లో పాల్గొంటున్నట్లు సమాచారం. రాజ్ కసిరెడ్డి నివాసం, కార్యాలయంతో పాటు ఆయన సన్నిహితులు, బంధువుల ఇళ్లలో కూడా అధికారులు ఏకకాలంలో సోదాలు చేపడుతున్నారు. ఒకటి రెండు రోజుల పాటు ఈ సోదాలు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. రాజ్ కసిరెడ్డి లభ్యమైతే ఈ కేసు దర్యాప్తులో కీలక పురోగతి లభించవచ్చని, మరిన్ని వివరాలు బయటకు వస్తాయని సిట్ అధికారులు భావిస్తున్నారు. కసిరెడ్డి దొరికితే తక్షణమే అదుపులోకి తీసుకునే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు అంటున్నాయి. రాజ్ కసిరెడ్డి... ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ కు బంధువు అని తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ఐటీ సలహాదారుగా వ్యవహరించారు.

## 23వ లా కమిషన్ ఛైర్మన్‌గా జస్టిస్ దినేశ్ మహేశ్వరి

ఏర్పడింది. జస్టిస్ మహేశ్వరి 2023 మే నెలలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ చేశారు. 2004 సెప్టెంబరు నెలలో రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన ఆయన జులై 2014లో అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. అనంతరం ఫిబ్రవరి 2016లో మేఘాలయ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. అక్కడ నుంచి 2018 ఫిబ్రవరి నెలలో కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. జనవరి 2019లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ దినేశ్ మహేశ్వరి మే 14, 2023న పదవీ విరమణ చేశారు.

## శ్రీవారి ప్రసాదాల నాణ్యతపై ఎల్వీ సుబ్రహ్మణ్యం ప్రశంసలు

తెలిపిన ఎల్వీ సుబ్రహ్మణ్యం, తిరుమలలో లభిస్తున్న ప్రసాదాల నాణ్యతలో వచ్చిన మార్పును ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముఖ్యంగా లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచి ఎంతో పెరిగిందని, ఈ మార్పు భక్తులకు సంతోషాన్నిస్తోందని అన్నారు. ప్రసాదాల నాణ్యత పెంపునకు, భక్తిశ్రద్ధలతో వాటిని అందించడానికి కృషి చేస్తున్న టీటీడీ అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భక్తులకు నాణ్యమైన ప్రసాదాలు అందించడం స్వామివారి సేవలో భాగమని, అది ప్రస్తుతం చక్కగా జరుగుతున్నందుకు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంతకు ముందు రోజు తిరుపతిలో జరిగిన ప్రముఖ వాగ్గేయకారులు, స్వర్గీయ గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ సంస్మరణ సభకు హాజరైనట్లు ఎల్వీ సుబ్రహ్మణ్యం తెలిపారు. స్వామివారి అనుగ్రహంతో ఒక సామాన్య భక్తుడు ఎంత గొప్ప గాయకుడిగా, సంగీతకారుడిగా ఎదిగారో బాలకృష్ణ ప్రసాద్ జీవితం నిదర్శనమని అన్నారు. వందలాది అన్నమయ్య కీర్తనలకు ఆయన స్వరకల్పన చేసి భక్తులకు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. తిరుమల క్షేత్రానికి విచ్చేసే భక్తులందరూ క్రమశిక్షణతో స్వామివారిని దర్శించుకొని, ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. క్షేత్ర పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు.

## రూ.10 లక్షల కోట్లతో
# రహదారుల అభివృద్ధి

మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, రాజస్థాన్, ఢిల్లీ సహా అన్ని రాష్ట్రాల్లో ఈ మేరకు పనులు జరుగుతున్నాయి. రూ.3,73,484 కోట్లతో ఈశాన్య రాష్ట్రాల్లో 784 హైవే ప్రాజెక్టులను చేపట్టబోతున్నాం. వాటి పొడవు 21,355 కిలోమీటర్లు" అని గడ్కరీ వివరించారు. నాగ్‌పూర్‌లో రూ.170 కోట్ల వ్యయంతో ఒక భారీ శీఘ్ర రవాణా పైలట్ ప్రాజెక్టును ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 135 సీట్ల బస్సు.. కాలుష్యరహిత ఇంధన వనరులతో నడుస్తుందని చెప్పారు. 2014 మార్చి నాటికి దేశవ్యాప్తంగా 91,287 కిలోమీటర్ల మేర ఉన్న జాతీయ రహదారుల నెట్‌వర్క్ పొడవు.. ప్రస్తుతం 1,46,204 కిలోమీటర్లకు పెరిగినట్లు వెల్లడించారు. 2024-25లో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ 5,614 కిలోమీటర్ల జాతీయ రహదారులను నిర్మించిందని గడ్కరీ తెలిపారు.

## రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్‌కు బాబు, పవన్ నివాళులు

అందరం పునరంకితమవుదామని చంద్రబాబు ట్వీట్ చేశారు. బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రతి వర్గానికి సంక్షేమాభివృద్ధి ఫలాలు చేరేలా కృషి చేస్తామని తెలియజేస్తూ, ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నానంటూ పవన్ ట్వీట్ చేశారు. ఆర్థికాంశాల కంటే సామాజికపరమైన అంశాలే వెనుకబాటుతనానికి కారణాలుగా ఉంటున్నాయని గ్రహించిన మేధావి అంబేడ్కర్ అని కొనియాడారు. తన జీవితానుభవాలు, ఉన్నత విద్య అందించిన విజ్ఞానం, సమసమాజ స్థాపన చేయాలనే తపనతో రాజ్యాంగ రూపకల్పన యజ్ఞం చేపట్టారన్నారు. గత పాలకుల హయాంలో డాక్టర్ సుధాకర్ అవమానకర పరిస్థితిని ఎదుర్కొని చనిపోయిన విషయాన్ని, కారు డ్రైవర్ సుబ్రమణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వైనాన్ని ఎవరూ మరువరని, ఈ ఘటనలు కేవలం ఉదాహరణలు మాత్రమేనన్నారు. కూటమి పాలనలో ఆయా వర్గాలకు భరోసా కల్పిస్తామని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళతామని పవన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## వక్ఫ్ రూల్స్‌ను కాంగ్రెస్ తమ స్వార్థానికి మార్చేసింది

రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## కేంద్రంతో చంద్రబాబు సఖ్యత...

సమకాలీన రాజకీయాల్లో సిద్ధాంతాల కన్నా సౌలభ్యం, పరిస్థితులకు అనుగుణంగా మారడమే కీలక పాత్ర పోషిస్తున్నాయనడానికి ఈ ఇద్దరు నేతల మార్పే నిదర్శనమని సర్దేశాయ్ తన 'స్ట్రెయిట్ బ్యాట్' వీడియో బ్లాగ్‌లో పేర్కొన్నారు. చంద్రబాబు, నితీశ్‌లు 'రాజకీయ జిమ్నాస్టిక్స్'లో ఒలింపిక్ పతకాలు సాధించగలరని సర్దేశాయ్ చమత్కరించారు. 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత హంగ్ పార్లమెంట్ ఏర్పడితే చక్రం తిప్పవచ్చని భావించిన ఈ ఇద్దరు నేతలు, పది నెలలు గడిచేసరికి మోదీ, బీజేపీల ప్రాబల్యాన్ని మౌనంగా అంగీకరించారని ఆయన తెలిపారు. ఇటీవల పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లుకు టీడీపీ, జేడీయూ మద్దతు ఇవ్వడమే దీనికి తాజా ఉదాహరణ అని సర్దేశాయ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా చంద్రబాబు విషయంలో ఈ మార్పు మరింత గమనించదగ్గదని సర్దేశాయ్ అన్నారు. 2019 ఎన్నికల సమయంలో మోదీని తీవ్రస్థాయిలో విమర్శించిన (ఒక దశలో 'టెర్రరిస్ట్' అని కూడా అన్నారని సర్దేశాయ్ గుర్తుచేశారు) చంద్రబాబు, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి వీలైనన్ని ఎక్కువ ఆర్థిక ప్రయోజనాలు సాధించడమే లక్ష్యంగా చంద్రబాబు కేంద్రంతో 'లావాదేవీల తరహా సంబంధాన్ని' నెరుపుతున్నారని ఆయన విశ్లేషించారు. గతంలో యునైటెడ్ ఫ్రంట్, వాజ్‌పేయి ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిచ్చిన అనుభవం, తనకున్న పరిపాలనా దక్షతతో బీజేపీ మద్దతు లేకున్నా ఏపీలో నెగ్గుకురాగల సామర్థ్యం చంద్రబాబుకు ఉన్నప్పటికీ, కేంద్రంతో సయోధ్యకే ఆయన ప్రాధాన్యమిస్తున్నారని సర్దేశాయ్ అభిప్రాయపడ్డారు. మరోవైపు, నితీశ్ కుమార్ మార్పు వ్యక్తిగత రాజకీయ మనుగడ కోసం సిద్ధాంతాలను పక్కన పెట్టడానికి నిలువెత్తు నిదర్శనమని సర్దేశాయ్ అభివర్ణించారు. 2013లో మోదీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటించడంతో ఎన్డీఏ నుంచి వైదొలగిన నితీశ్, ప్రస్తుతం అదే కూటమిలో భాగస్వామిగా ఉన్నారని గుర్తుచేశారు. గతంలో మోదీతో వేదిక పంచుకోవడానికి కూడా ఇష్టపడని ఆయన, ఇప్పుడు మోదీ ప్రాబల్యం ముందు ఒక సామంతరాజు వలె కనిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. నితీశ్ కుమార్ ఆరోగ్య పరిస్థితి కూడా ఆయన్ను బలహీనపరిచిందని, బీహార్ ఎన్నికల వరకు బీజేపీకి ఆయనొక 'మస్కట్' వలె ఉపయోగపడతారని సర్దేశాయ్ అన్నారు. 2013లో ఎన్డీఏను వీడినప్పుడు 'తాను నియంతతో పనిచేయలేనని' నితీశ్ తనతో అన్న మాటలను సర్దేశాయ్ ఈ సందర్భంగా ప్రస్తావించారు.

మొత్తంగా, చంద్రబాబు, నితీశ్ కుమార్ ఇద్దరూ రాజకీయ మనుగడ కోసం తమ విధానాల్లో అవసరమైన లౌక్యాన్ని ప్రదర్శిస్తూ, దాన్ని ఒక కళగా మార్చారని సర్దేశాయ్ విశ్లేషించారు. వీరి రాజకీయ నిర్ణయాలు లౌకికవాదం, మతతత్వాల మధ్య గీతను చెరిపేస్తున్నాయని, సిద్ధాంతాల స్థానంలో సౌలభ్యం, అవకాశవాదం ముందుకొస్తున్నాయని ఆయన అన్నారు. ఈ పరిణామం లౌకిక రాజ్యాంగ విలువలను బలహీనపరుస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ నేతలు ఒకప్పుడు విశ్వసించిన ఆదర్శాలకు ఎంత దూరమయ్యారో 'పగిలిన లౌకికవాద అద్దం'లో చూసుకోవాలని సర్దేశాయ్ సూచించారు.

## వక్ఫ్ చట్ట సవరణపై ఏపీలో భగ్గుమన్న నిరసనలు...

'నల్ల చట్టం'గా పేర్కొంటూ దాన్ని రద్దు చేయాలని, మత సామరస్యాన్ని పరిరక్షించాలని నినాదాలు చేశారు. ఇదే తరహాలో విజయనగరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద కూడా ముస్లిం సంఘాల ప్రతినిధులు నల్ల వస్త్రాలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. నెల్లూరు నగరంలోనూ ఈ బిల్లుకు వ్యతిరేకంగా వేలాది మంది ముస్లింలు షాజీ మంజిల్ నుంచి గాంధీ సర్కిల్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, తమ పూర్వీకులు దానం చేసిన ఆస్తులతో సహా వక్ఫ్ ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకుని, వాటిని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని తీవ్రంగా ఆరోపించారు. వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే ఈ ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, కేంద్రం ఈ చట్ట సవరణను పునఃపరిశీలించి, వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. దేశవ్యాప్తంగా కేరళ, తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో వక్ఫ్ సవరణ బిల్లుపై ఇప్పటికే తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా కూడా జరిగింది. గత కొద్ది రోజులుగా కడపలో మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా సైతం నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటూ, ఇది ముస్లింల ఆస్తులను హరించే కుట్ర అని విమర్శిస్తున్నారు. అయితే, వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగాన్ని నిరోధించడానికే ఈ సవరణలు చేశామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. దీనికి విరుద్ధంగా, ఈ సవరణలు వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తికి, మత స్వేచ్ఛకు భంగం కలిగించేలా ఉన్నాయని నిరసనకారులు, విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ కొనసాగిస్తామని ముస్లిం సంఘాల నాయకులు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం వివాదాస్పద వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకునే వరకు తమ పోరాటం ఆగదని వారు తేల్చిచెప్పారు.

## కరేడు భూసేకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలి

గ్రామసభలో మెమోరాండం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 14)

మండలంలోని కరేడు గ్రామంలో ఎండో సెల్ కంపెనీ నిర్మాణం చేస్తున్న సోలార్ ప్లాంట్ నిర్మాణం కొరకు చేస్తున్న భూసేకరణ కు వ్యతిరేకంగా గ్రామపంచాయతీ తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ కరేడు గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ కార్యదర్శికి మెమో రాండం సమర్పించారు ఈ సందర్భంగా 193 బీసీ కులాల ఐక్యవేదిక చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు ఆర్ మోహన్ దాచూరి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కరేడు గ్రామంలో ఎండో సెల్ కంపెనీ సోలార్ ప్లాంట్ నిర్మాణం కొరకు సుమారు 8 వేల ఎకరాలు భూమిని సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం మార్చి 25వ తేదీన జీవో నెంబర్ 43 విడుదల చేసింది గ్రామంలో 6500 ఎకరాల భూములు కలిగిన రైతులు నిర్వాసితులవుతారని ఆ పంట పొలాల్లో పనిచేసే కూలీలు పనులు లేక పొట్ట చేత పట్టుకుని వలస వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుందని పశువులు మూగజీవాలు తిరిగేందుకు కనీసం గజం స్థలం కూడా లేకుండా పోతుందని అందువలన ప్రజల కు జీవనోపాధి లేకుండా వారి జీవితాలను ధ్వంసం చేస్తున్న సోలార్ ప్లాంట్ నిర్మాణం జరగకుండా తీర్మానం చేసి ప్రజల జీవితాలను కాపాడాలని పర్యావరణాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన కాటమాల చెన్నకేశవరావు





(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 14)

షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు కాటమాల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ అంబేద్కర్ జయంతి కందులాపురం సెంటర్లో అంబేద్కర్ విగ్రహం దగ్గర జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంభం మండల ఎమ్మార్వో కిరణ్ కుమార్ , ఎంపీపీ తులసమ్మ , ఎంపీడీవో వీరభద్రా చారి, కందులాపురం సర్పంచ్ రజిని, కంభం డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి, రిటైర్డ్ సిటిఓ ప్రసాద్, కె హవిలారాణి , కే అజిత్ కుమార్, ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ జయంతి కేకును కట్ చేసి ముఖ్య అతిథులుగా వచ్చిన అధికారులు అంబేద్కర్ గురించి వివరించారు. అలాగే కంభం ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే జంగంగుంట్ల ఎస్సీ పాలెంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా మెడికల్ క్యాంపులో చెన్నకేశవరావు ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేకు కట్ చేసి మెడికల్ క్యాంపులో పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎన్ కాలేజీలో ఘనంగా అంబేద్కర్ జయంతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)

స్థానిక మంగమూరు రోడ్ లోని ఎస్ ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకంలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగినట్లు కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ వై. సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ నవభారత నిర్మాత రాజ్యాంగ నిర్మాతగా ప్రముఖ విద్యావేత్తగా మహా మేధావిగా న్యాయ శాస్త్ర, దళిత పాలిట పెన్నిధిగా భారత దేశ చరిత్రలో తనకు తానుగా ఒక ప్రత్యేక స్థానమును సంతరించుకున్న మహా మనిషి బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రాం అధికారి కమల్ షా, వైస్ ప్రిన్సిపాల్ టి రాజశేఖర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి రాజేంద్ర బాబు, పి రవితేజ, పి నీలిమ, ఎస్ కె నిరుషా, అధ్యాపకులు వై పూర్ణచంద్రరావు, ఆర్ జోసఫ్, నాగరాజు, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పొదిలి టీడీపీ నేతల రూటే సపరేట్.....!

ఎమ్మెల్యే కందుల ముందు ప్రశంసలు
వెనుక విమర్శలు
10 నెలల్లో ఎమ్మెల్యే పనులు చేశారని చెప్పడంలో అలసత్వం
ప్రజలకు తామే పనులు చేశామంటున్న నేతలు
ఎమ్మెల్యే కందుల లేకుండానే పనులు జరిగాయా?



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 14)

మార్కాపురం నియోజకవర్గంలో పొదిలి టీడీపీ నేతల రూటే సపరేట్...అని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. పదవులిస్తే మా దేవుడు ఎమ్మెల్యే కందుల...లేకుంటే మాకేం చేశాడయ్యా ఎమ్మెల్యే కందుల....ఇదీ పొదిలి మండలంలోని పలువురు నేతలు బాహాటంగానే చేస్తున్న వ్యాఖ్యలు... మార్కాపురం నియోజకవర్గంలో అటు టీడీపీ, ఇటు వైసీపీలో పొదిలి మండల నేతల తీరు ఎప్పుడూ చర్చనీయాంశమే....ప్రస్తుతం అధికారంలో ఉన్న టీడీపీ లో ఎమ్మెల్యే కందుల పై కొందరు నేతలు బాహాటంగానే విమర్శలు చేస్తున్నారు...తమకేమీ పదవులు ఇవ్వడం లేదని, అధికారంలో లేని గడిచిన ఐదేళ్ళలో ఎంతో కష్టపడ్డామని తమకు కాకుండా పనులు చేయని వారికి, నూతనంగా పార్టీలోకి వచ్చిన వారికి మాత్రమే పనులు జరుగుతున్నాయనే ఆరోపణలు టీడీపీ నేతలు చేయడం విడ్డూరంగా ఉంది.... ఈ విషయం ఆ నోటా....ఈ నోటా పడి చివరకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దృష్టికి వెళ్ళినట్లుంది. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన కార్పొరేషన్ రుణాల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఎవరూ అపోహలు పోవద్దని, ప్రతి ఒక్కరికీ తప్పక న్యాయం చేస్తానని, కాస్త సమయం పట్టినంత మాత్రాన పార్టీ పట్టించుకోలేదనో, తాను పట్టించుకోలేదనో అనుకోవాల్సిన అవసరం లేదన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తానని, అందుకు పూర్తి బాధ్యత తనదేనని ఆయన చేతులెత్తి వేడుకున్నారు....దీనిని బట్టి పరిశీలిస్తే టీడీపీ నేతలు బాహాటంగా చేస్తున్న మాటలు ఆయన చెవినపడినట్లేనని స్పష్టమవుతోంది....ఇకపోతే గడిచిన పది నెలల్లో పొదిలి మండలంలో వీలనైన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సాగుతున్నాయి. కానీ ఎక్కడా నాయకులు తాము పనులు చేస్తున్నామనే ఆరోపణలు బాగా వినిపిస్తున్నాయి. ఎక్కడా కూడా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సహకారంతో చేస్తున్నట్లు చెప్పలేదని వాదనలు వినిపిస్తున్నాయి. అన్నీ తామే చేస్తున్నామని ప్రజలకు నేతలు చెబుతున్నారనే ఆరోపణలున్నాయి. ఈ వ్యాఖ్యలు సైతం ఎమ్మెల్యే చెవికి చేరాయి. ఎమ్మెల్యే సహకారం లేకుండా నియోజకవర్గంలో అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో ఆ నాయకులకే తెలియాలి. ఎమ్మెల్యే, ఎమ్మెల్యే కుమారుడు మండలంలో తిరిగిన క్రమంలో కూడా ప్రజలు స్థానిక నాయకులు మాకు పనులు చేస్తున్నారని చెబుతున్నారే తప్ప ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ద్వారా తమకు లబ్ధి జరిగిందని చెప్పిన ప్రజలు వేళ్ళ మీద లెక్కేసుకోవచ్చు....ప్రస్తుతం ఇది హాట్‌టాపిక్ గా మారింది. నాయకులు కూడా పదవులు ఇస్తే ఎమ్మెల్యే కందుల దేవుడు అని చెబుతున్నారే తప్ప పదవులు ఇవ్వకపోతే ఎమ్మెల్యే తమకేమి చేయడం లేదని ప్రజలు ముందు చెప్పిన సందర్భాలు కూడా లేకపోలేదు.ప్రస్తుతం పొదిలి మండలంలో టీడీపీ నేతల తీరు ప్రజలందరినీ విస్మయానికి గురి చేస్తుంది. ఎక్కడైనా అధికార పార్టీ ఎమ్మెల్యే ప్రతిపక్ష పార్టీ నేతలు ఆరోపణలు, చెడు ప్రచారం చేస్తారు. కానీ పొదిలి మండలంలో మాత్రం అందుకు భిన్నంగా తెలుగుదేశం పార్టీ నేతలే ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. మరి ఈ ఆరోపణల పై ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఎలా వ్యవహరిస్తారో వేచి చూద్దాం మరి...!

## సమ సమాజ స్థాపన కోసం పోరాడిన
# మహోన్నత వ్యక్తి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

అంబేద్కర్ స్ఫూర్తితో అన్ని వర్గాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం కృషి
ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)

సమ సమాజ స్థాపన కోసం అవిశ్రాంతంగా పోరాడిన బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు చెప్పారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఒంగోలులోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మేధావి, దార్శనికుడు అని కొనియాడారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన ఎంతో ముందు చూపుతో ఆలోచించారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయా వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఇదే దృక్పథంతో వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. బడ్జెట్లో చేసిన కేటాయింపులే దీనికి నిదర్శనమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల కాలనీలలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, పక్కా గృహాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో మరమ్మతులకు రూ.143 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇందులో ప్రకాశం జిల్లాకు సుమారు 13 కోట్లను ఇచ్చిందని చెప్పారు. ప్రస్తుత అంబేద్కర్ భవనములో శాశ్వత ప్రాతిపదికన ఫర్నిచర్, మైక్ సిస్టమ్, మరిన్ని ఏ.సీ.లు ఏర్పాటు చేయిస్తానని ప్రకటించారు. అదేవిధంగా అంబేద్కర్ జీవిత చరిత్ర వివరాలతో కూడిన ప్రత్యేక లైబ్రరీని కూడా ఇందులోనే ఏర్పాటు చేసేలా చూస్తానన్నారు. ఒంగోలులో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ను కూడా ఏర్పాటు (తరువాయి 4లో...)

# కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక ప్రాంతీయ పార్టీ తెలుగుదేశమే

సంక్షేమం, అభివృద్ధికి చిరునామా తెలుగుదేశం పార్టీ
ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం
సీనియర్ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఏప్రిల్ 14)

పర్చూరు: దేశ చరిత్రలో అత్యంత బలమైన ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక ప్రాంతీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం భీమవరంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని స్థానిక శాసన సభ్యులు ఏలూరు సాంబశివరావుతో కలిసి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు ఏ ముహూర్తాన తెలుగుదేశం పార్టీని స్థాపించారో కానీ ఇప్పటి వరకు దిగ్విజయంగా దేశం రాజకీయాల్లో టీడీపీ దూసుకుపోతుందని పేర్కొన్నారు. 43 ఏళ్ల చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీని ఎంతో మంది దెబ్బ కొట్టాలని ప్రయత్నించారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. అయితే దెబ్బకొట్టాలని ప్రయత్నించిన ప్రతీ సారి టీడీపీ ప్రభంజనంలో వాళ్లే కొట్టుకుపోయారని గుర్తు చేశారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుని అరెస్టు చేసి కార్యకర్తలు మనోస్థైర్యం పై దెబ్బ కొట్టాలని వైఎస్ఆర్సిపి నాయకులు ప్రయత్నించారని మంత్రి గొట్టిపాటి తెలిపారు. క్షేత్రస్థాయిలో బలమైన కార్యకర్తల మద్దతుతో తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రెట్టింపు ఉత్సాహంతో వచ్చిందని మంత్రి గొట్టిపాటి అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని తెలిపిన మంత్రి గొట్టిపాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ప్రతి పర్యటనలోనూ కార్యకర్తలతో సమావేశమై వారిలో మరింత ఉత్సాహాన్ని నింపుతున్నట్లు పేర్కొన్నారు. ఒక వైపు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూనే మరో వైపు అభివృద్ధి సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తెలుగోళ్లకు గుర్తింపు తెచ్చిన ఘనత నందమూరి తారక రామారావు ది అయితే తెలుగోళ్ల ప్రతిభను విశ్వవ్యాప్తం చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు (తరువాయి 4లో...)



# పొదిలిలో పట్ట పగలే భారీ చోరీ

30 సవర్ల బంగారం,
రెండు కిలోల వెండి వస్తువులు అపహరణ
కుమార్తె పెళ్ళి చూపుల సమయంలో ఘటన

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 14)

పొదిలి పట్టణంలోని విశ్వనాధపురం ఆర్ డబ్ల్యు ఎస్ కార్యాలయం ఎదురు పట్టపగలు భారీ చోరీ జరిగింది. సినీ ఫక్కిని తలపించే ఈ సంఘటన పట్టణంలో సంచలనంగా మారింది. రోజు వారి చేతి వృత్తి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న బీరం నాసర్‌రెడ్డి కి ఇద్దరు



కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఇద్దరు కుమార్తెలను ఉన్నత చదువు చదివించేందుకు ఎంతో కష్టపడిన ఆయన కుటుంబంలో భార్యాభర్తలు రోజు వారి కూలీ పనులు చేసుకుంటున్నారు. పిల్లల ఉన్నత చదువుల కోసం బంగారాన్ని (తరువాయి 4లో...)

# అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలు

జయప్రదం చేయండి
జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు గునుపూడి భాస్కర్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 14)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన కనిగిరి పట్టణంలోని ఎంబిఆర్ కళ్యాణ మండపం నందు అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు గునుపూడి భాస్కర్ తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక అమ్మవారిశాలలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఎంత ప్రాముఖ్యత ఇస్తుందో ఈ ఉత్సవాలను చూస్తే తెలుస్తుందన్నారు. పొదిలి మండలం, పట్టణం నుంచి పెద్ద ఎత్తున జయంతి ఉత్సవాలకు హాజరై పొదిలి ఆర్యవైశ్యుల సత్తా చాటాలన్నారు. పొదిలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దివ్వెల మురళి మాట్లాడుతూ అమరజీవి జయంతి ఉత్సవాలు ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఇస్తున్న ప్రాధాన్యత మరువలేనిదన్నారు. త్వరలోనే ఆర్యవైశ్య సంఘం తరుపున సభ్యత్వాలు చేయించడం జరుగుతుందన్నారు. ప్రతి ఆర్యవైశ్యుని ఇంటి నుంచి కనీసం ఒక సభ్యత్వం తప్పని సరిగా చేసే విధంగా ఆర్యవైశ్య సోదరులు కృషి చేయాలని కోరారు. పొదిలి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునుపూడి చెంచు సుబ్బారావు (జిసి) మాట్లాడుతూ కనిగిరిలో తలపెట్టిన పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలకు పెద్ద ఎత్తున ఆర్యవైశ్య సోదరులు తరలి వచ్చా పొదిలి ఆర్యవైశ్యుల సత్తా చాటాలన్నారు. అనంతరం జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రికను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశంజిల్లా మాజీ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునుపూడి భాస్కర్, పొదిలి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునుపూడి చెంచు సుబ్బారావు (జిసి), మండల (తరువాయి 4లో...)

## సమ సమజా స్థాపన కోసం పోరాడిన

# మహోన్నత వ్యక్తి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్














చేయిస్తానని జనార్దన్ రావు ప్రకటించారు. ఆయా విషయాలలో దళిత సంఘాల ప్రతినిధులు చర్చించుకుని తన వద్దకు రావాలని ఆయన చెప్పారు. పేద ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తాను కూడా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం, హక్కుల సాధన కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాడారని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని రచించిన ఘనత అంబేద్కరుకే దక్కుతుందని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే జిల్లా యంత్రాంగం పనిచేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో అక్షరాస్యత 62% అని, మహిళల్లో ఇది 53% అని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల్లో అక్షరాస్యత మరింత తక్కువగా ఉన్నట్లు చెప్పారు. ఈ పరిస్థితిని మార్చడంతో పాటు బడి వయస్సు పిల్లలందరినీ బడిలో చేర్పించేలా జిల్లా యంత్రాంగం దృష్టి పెట్టినట్లు తెలిపారు. అన్ని సంక్షేమ కార్యక్రమాలను, పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. వివిధ సంఘాల నాయకులు ప్రస్తావించిన ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రకటించారు. రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లాలో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నాయని, ఎస్సీ, ఎస్టీలలో ఇవి ఎక్కువగా ఉన్నాయని, ఈ పరిస్థితిని సరిదిద్దడంపై యంత్రాంగం దృష్టి సారించినట్లు ఆమె తెలిపారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ చరిత్రను తెలుసుకోలేని వారు భవిష్యత్తును నిర్మించలేరని అన్నారు. అణగారిన ప్రజల జీవితా లలో వెలుగులు నింపేలా సరైన సమయంలో పుట్టిన సరైన మనిషి అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. అంబేద్కర్ పోరాట పటిమను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అంబేద్కర్ స్ఫూర్తితో మరిన్ని పనులు చేయాల్సి ఉందన్నారు. ఎమ్మెల్సీ,



రాజ్యసభ ఎన్నికలు, న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. మేయర్ మాట్లాడుతూ చట్టాల రూపకల్పనకు, వ్యవస్థల పనితీరుకు ఆధారమైన రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని ప్రశంసించారు. అంబేద్కర్ కేవలం దళితులకు చెందిన వ్యక్తి మాత్రమే కాదని, ఆయన అందరి వాడని ఆమె అన్నారు. అణగారిన వర్గాల ఐక్యత, వారి హక్కుల సాధనకు జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి కవి, గాయకుడు నూకతోటి శరత్ స్వయంగా రచించి, గానం చేసిన ప్రత్యేక వీడియో గీతాన్ని అతిథులు ఆవిష్కరించి వీక్షించారు. సినిమా థియేటర్లలో ఇంటర్వెల్ సమయంలో ఈ పాటను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే జనార్ధన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి చిన ఓబులేసు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, హౌసింగ్ పీ.డీ శ్రీనివాస ప్రసాద్, మెప్మా పి.డి శ్రీహరి, ఏపిఈడబ్ల్యుఐడిసి ఈఈ భాస్కర్ బాబు, ఒంగోలు ఎంఈఓ కిషోర్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు. గిరిజన సంఘాల నాయకులు నీలం నాగేంద్రం, ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, చప్పిడి వెంగళరావు, బిల్లా చెన్నయ్య, తోరతోటి ఆనంద్ మాదిగ, పీ విజయేంద్ర బహుగుణ, కొమ్ము సుజన్ మాదిగ, సిహెచ్ ఆంజనేయులు, సిహెచ్ రవిశంకర్, దారా అంజయ్య, అశోక్ బాబు, పేరం సత్యం, పొట్లూరి లక్ష్మయ్య, పీ సుభాష్ చంద్రబోస్, టీ అంజయ్య, వై శశిభూషణ్, కోటి మాదిగ, లింగంగుంట రవికుమార్, బొమ్మతోటి రమణమ్మ, ఆదిమూలపు ప్రకాష్, రఘురాం, పెద్దిపోగు కోటేశ్వరరావు, గొట్టిముక్కల సురేష్, చప్పిడి కోటేశ్వరరావు, చేజర్ల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ సైదా, తదితరులు పాల్గొన్నారు. దళిత, గిరిజన సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కలెక్టరును, ప్రజాప్రతినిధులను వారు కోరారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. దీనికి ముందుగా హెచ్‌సిఎం సెంటరులోని అంబేద్కర్ విగ్రహానికి, అనంతరం కలెక్టరేట్ సెంటరులోని అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు పూలమాల వేసి అంజలి ఘటించారు. హెచ్‌సిఎం సెంటర్లో కేక్ కట్ చేశారు.

## కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక ప్రాంతీయ పార్టీ తెలుగుదేశమే




నాయుడుకే దక్కిందని మంత్రి గొట్టిపాటి చెప్పారు. తెలుగుదేశం పార్టీ పేదోడికి పట్టడం పెట్టిన పార్టీగా చరిత్రలో నిలిచిపోతుందని మంత్రి గొట్టపాటి అన్నారు. అన్న ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రభుత్వాలు మారిన ఇప్పటికీ కొనసాగిస్తున్నాయని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. పేదోడి ఆకలి తీర్చే దిశగా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి కేవలం ఐదు రూపాయలకే కడుపు నిండా అన్నం పెట్టిన పార్టీ టీడీపీయే అన్నారు. సంక్షేమం, అభివృద్ధి అనే రెండు పదాలకు తెలుగుదేశం పార్టీ చిరునామాగా నిలుస్తోందని మంత్రి గొట్టిపాటి విశ్వాసం వ్యక్తం చేశారు. సంక్షేమానికి మాత్రమే కాకుండా సాంకేతికతకు కూడా అను తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ప్రపంచ్ వ్యాప్తంగా ఎలాంటి సాంకేతికత అందుబాటులో ఉన్న గాని దాన్ని అంది పుచ్చుకోవడానికి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు ముందు ఉంటారని గుర్తు చేశారు. కేంద్ర ప్రాయోజిత పథకాలైన పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ లాంటి పథకాలను ఏపీ ప్రభుత్వం సమర్థవంతంగా వినియోగించుకుంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా విద్యుత్ వినియోగదారులను విద్యుత్ ఉత్పత్తిదారులుగా మార్చే దిశగా టిడిపి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. దీని ద్వారా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నట్లు మంచి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. రైతులకు ఆర్థిక సాయం అందించే దిశగా తెలుగుదేశం పార్టీ అన్నదాత సుఖీభవ పథకాన్ని కూడాను త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు టిడిపి కృషి చేస్తుందని చెప్పారు. భారతదేశంలోనే అత్యధిక పెన్షన్ పంపిణీ చేస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిలిచిందని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు.

## పొదిలిలో పట్ట పగలే భారీ చోరీ








తాకట్టు పెట్టుకున్న వారు ఇటీవల కుమార్తెలకు ఉద్యోగాలు రావడంతో వాటిని విడిపించుకుని వారి వివాహాలకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలో బ్యాంకులో ఉన్న బంగారాన్ని విడిపించుకుని పెద్ద కుమార్తె వివాహం కోసం ఇంటికి బంగారం గత శనివారం తీసుకువచ్చారు. ఇటీవల పెళ్లి చూపుల క్రమంలో బంగారాన్ని వాడుకుని ఇంట్లో పెట్టుకుంటూ ఉండగా సోమవారం ఉదయం భార్యాభర్తలిద్దరూ పనుల నిమిత్తం బయటకు వెళ్లారు. మధ్యాహ్నం 12:30 సమయంలో భర్త నాసర్‌రెడ్డి ఇంటికి రాగా అప్పటికే తలుపులు తెరిచి ఉండడాన్ని గమనించి భార్య వచ్చిందని అనుకుంటూ లోపలికి వెళ్లారు. బీరువా తాళం పగలగొట్టి ఓపెన్ చేసి ఉండడం గమనించి దొంగతనం జరిగినట్లు గుర్తించాడు. వెంటనే సమాచారాన్ని నాసర్‌రెడ్డి పోలీసులకు ఇచ్చారు. సమాచారం అందుకున్న పొదిలి సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమనలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బీరువాను రాడ్‌తో పగలగొట్టి అందులో ఉన్న 30 సవర్ల బంగారు ఆభరణాలు, సుమారు రెండు కేజీల విలువైన వెండి వస్తువులను దొంగిలించినట్లు నాసర్‌రెడ్డి పోలీసులకు వివరించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి, దొంగతనం జరిగిన తీరును పరిశీలించిన సిఐ టి వెంకటేశ్వర్లు ఒంగోలు నుంచి క్లూస్ టీమ్‌ను, జాగిలాన్ని రప్పించారు. బీరువా తాళాలు పగలగొట్టిన అక్కడ ఎటువంటి వేలిముద్రలు లభించకపోవడంతో పోలీసులు నిరాశ చెందారు. అక్కడ దొరికిన ఒక చేతి రుమాల ఆధారంగా వాసన చూస్తూ జాగిలం ప్రభుత్వ జూనియర్ కళాశాల గేటు వద్దకు వెళ్లి ఆగిపోయింది. పట్టపగలే భారీ దొంగతనం జరగడంతో హడలిపోయిన పట్టణ ప్రజలు సీసీ కెమెరాలు బిగించినా చోరల జాడ దొరుకుతుందో లేదో అని అనుమాన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఇటీవల పట్టణంలో నిఘా నేత్రాలు ఏర్పాటు చేసినప్పటికి, వాటి కళ్ళు కప్పి వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. మూడు రోజుల క్రితం దర్శి రోడ్ లోని రామ్ నగర్‌లో జరిగిన దొంగతనాన్ని పట్టణ ప్రజలు మరువక ముందే సోమవారం విశ్వనాథపురం లో పట్టపగలు దొంగలు హల్ ల్ చేయడంతో దొంగతనానికి పాల్పడిన వారిని పట్టుకోవడం పోలీసులకు సవాల్ గా మారింది.

## అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలు

ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు దివ్వెల మురళి, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధి ఒగ్గు వెంకటరామయ్య, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి సామి రాజా, ఆర్యవైశ్య సోదరులు ఆర్‌విఎస్ సుబ్బారావు, పద్మనాభుని నరసింహారావు, అంగులూరి నాగరాజు, అప్పల వెంకట సత్యనారాయణ, అప్పల శంకర్, కారంశెట్టి కిషోర్, ఓబులశెట్టి వెలగొండయ్య, దివ్వెల కోటేశ్వరరావు, మర్రిపూడి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసులు, వాసవి క్లబ్స్ ప్రెసిడెంట్ మేడా చిన్న సుబ్బారావు, పద్మనాభుని హరి, పొదిలి మండల ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి సామి సూరి, భూమా సుమంత్, బొగ్గవరపు శ్రీను (అమ్మవారిసాల), సుబ్బయ్య, యండమూరి వెంకట నారాయణ, గునుపూడి కృష్ణ, చీతిరాల కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.





## బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు నింపిన అంబేద్కర్

### సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 14)**

బడుగు, బలహీన వర్గాల జీవితంలో వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన జయంతిని ప్రతి చోట ఘనంగా నిర్వహించడం ఆనందదాయకముని గుడిపాటిపల్లి సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం అన్నారు. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా గుడిపాటిపల్లి పంచాయతీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె అంబేద్కర్ మహోన్నత వ్యక్తిని ఆయన ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని అనుకోరు, అనంతరం వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం మాట్లాడుతూ అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వ్యక్తి భారతదేశంలోని ప్రతి ఒక్క వ్యక్తికి రాజ్యాంగ ఫలాలు చేరేలా వారి కృషి ఎనలైందని అన్నారు. అగ్రవర్ణాల్లోని పేదలకు సైతం రాజ్యాంగఫలాలు అందాలని ఆయన ఆకాంక్షించారని భారతదేశంలోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ స్వాతంత్రాలు సమపాలలో అనుభవించేలా చేశారని అన్నారు.మహిళ లకు ఆస్తి హక్కు రాజకీయ రిజర్వేషన్ కల్పించడం వల్ల నేడు అనేకమంది మహిళలు ప్రజాప్రతినిధులుగా ఉన్నారని అన్నారు. వారి ఆశయాలు ముందుకు కొనసాగేందుకు అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొండారెడ్డి, గుడిపాటిపల్లి ఎంపీటీసీ పాపబత్తిని నాగేశ్వరరావు,సవలం వెంకటయ్య, కొండపోగు ఆశీర్వాదం, విద్యా కమిటీ చైర్మన్ విజయ్,గ్యార ప్రదీప్ కుమార్, గోన దేవ సహాయం, శ్రీరామ్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రసన్న కుమార్‌రెడ్డిని అభినందించిన కొండ్రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 14)**

వైసీపీ పొలిటికల్ అడ్వైజరి కమిటీలో సభ్యునిగా నియమితులైన మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని సోమవారం నెల్లూరులోని ఆయన నివాసంలో నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, యేసునాయుడు, నాగ శ్రీనివాసులురెడ్డి షేక్ మోయుద్దీన్, బెల్లంకొండ వెంకయ్య, గణేష్, లాలం పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పై వైశ్య సంఘాల హర్షం

# ఇది తెలుగు వారందరి కార్యక్రమం

## వక్కలగడ్డ మల్లికార్జున



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 14)

తెలుగు వారందరి ఒక రాష్ట్రం ఉండాలని ఉద్యమించి అసువులు బాసిన స్వర్గీయ పొట్టి శ్రీరాములు 125 జయంతి వేడుకలు ఈ నెల 16న కనిగిరిలో నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున తెలిపారు. సోమవారం ఆయన యక్కలి కాశీ విశ్వనాథం, తాళ్ళపల్లి సత్యనారాయణ తదితరులతో కలిసి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 58 రోజుల పాటు రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరహార దీక్ష చేసి, అసువులు బాసిన పుణ్యమూర్తి శ్రీ పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఆయన 125 వ జయంతి వేడుకలు ప్రభుత్వం నిర్వహించనుండడం గొప్ప విషయం అని, ఇందుకు కారణం అయిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రుణపడి ఉంటామని అన్నారు. వక్కలగడ్డ మాట్లాడుతూ సంవత్సరం అంతా పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం నిర్వహించాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు అని అన్నారు. తెలుగు మాట్లాడే ప్రతి వ్యక్తి గుర్తుంచుకునే వ్యక్తి పొట్టి శ్రీరాములు అని,58 రోజులు దీక్ష చేసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేశారని,125 వ జయంతి వేడుకలు ప్రతినెల ఒక జిల్లా లో కార్యక్రమం ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. బుధవారం ఏప్రిల్ 16 న కనిగిరి లోని కందుకూరు రోడ్డు లో గల ఎంబిఆర్ కళ్యాణ మంటపం లో కార్యక్రమం నిర్వహిస్తారు అని తెలిపారు. ప్రభుత్వం, పొట్టి శ్రీరాములు చారిటబుల్ ట్రస్ట్ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 2 వేల మంది కార్యక్రమం లో పాల్గొంటారు అని అన్నారు.రాష్ట్రంలో ఉన్న వైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అమరావతి లో 58 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు,5 ఎకరాల్లో స్మృతి వనం ఏర్పాటు చేస్తామని సీఎం హామీ ఇచ్చారని వక్కలగడ్డ మల్లికార్జున తెలిపారు. తాళ్ళపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మార్కాపురం నుంచి ఉదయం 8 గంటలకు 3 వందల మంది కనిగిరి బయలు దేరి వెళ్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రాంతాల నుండి వేల సంఖ్యలో కనిగిరి కి తరలి రావాలని పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో వక్కలగడ్డ మల్లికార్జున, యక్కలి కాశీ విశ్వనాధం, తాళ్ళపల్లి సత్యనారాయణ, బొంతల సుధీర్, సముద్రాల రమేష్, తడికమళ్ళ భాస్కర్, పెరుమాళ్ళ హర్ష, బొంతల హరీష్, తదితరులు పాల్గొన్నారు.



## బేస్తవారిపేట రెవెన్యూ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, ఏప్రిల్ 14)

మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుల్ల చిన్న సుబ్బయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక మండల తహసీల్దారు ఎంపీడీవో బెస్తవారిపేట పంచాయతీ కార్యదర్శి రెవెన్యూ సిబ్బంది, అంబేద్కర్ ఆశయ సాధన సమితి సభ్యులు పాల్గొని జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ ఎంపీడీవో , గుల్ల చిన్న సుబ్బయ్య మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మానవతావాది అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ ఆశయ సాధన సమితి సభ్యులు మిరియాల శేఖర్,దార్ల ప్రేమ్ కుమార్,కువ్వారపు రమేష్,గొట్టం పాపయ్య,దూదేకుల రహ్మతుల్ల, చిత్తలూరు ఆంజనేయులు,సుబ్బయ్య, దార్ల బాబు మొదలగు సభ్యులు హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## వైసీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 14)

మండల కేంద్రమైన పొన్నలూరులో వైసీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయక్కర్లేని పేరు. అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుంది. అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉంది. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, వైసీపీ కొండ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు పల్నాటి వెంకటేశ్వర రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాచరణ కార్యదర్శి కాటా మాధవరావు, మాజీ సర్పంచ్ దుద్దుగుంట మల్లికార్జున్ రెడ్డి, మాజీ జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, సర్పంచులు అనుమోలు ప్రసాద్, దాసర రవి, పెరుగు కోటేశ్వరరావు, పచ్చవ వంశీకృష్ణ, సాదు మధు, సాదు మణికుమార్, దుద్దుగుంట బాలకోటిరెడ్డి, తన్నీరు మాల్యాద్రి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మండల టీడీపీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 14)

స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అనుమోలు సాంబశివరావు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతీయ సమాజానికి



ఆయన సూచించిన మార్గం ఆదర్శప్రాయమైనది గా నిలిచిపోతుంది. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య,గణతంత్ర, లౌకిక రాజ్యాంగ వికసించడంలో అంబేద్కర్ గారి కృషి అమోఘం. భారత రాజ్యాంగ నిర్మాత స్వతంత్ర భారత తొలి నాయి శాఖ మంత్రిగా ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాది వేసిన వ్యక్తి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మండవ ప్రసాద్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండవ మురళీ మోహన్, మన్నెం రవణయ్య, మండల టిడిపి ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, బోయపాటి రవణరెడ్డి, ఉన్నం శ్రీను,మధు నాయుడు, మామిడి వెంకటేశ్వర్లు, పూరిమిట్ల మాల్యాద్రి, దత్తాత్రేయ, నన్నం చెన్నయ్య, ఎస్సీ సెల్ నాయకుడు గంధం నరసయ్య, చుండి సింగయ్యా, చుండి రాజేష్, చుండి రమేష్, జడ ప్రకాష్, లేళ్లపల్లి ప్రసాద్, సంఘం రామారావు, చుక్క రవి, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడు

## బీజేపీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 14)



భారత రాజ్యాంగ నిర్మాత, మహాత్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం విఆర్‌సి సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిపారెడ్డి వంశీధర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుండి దేశ రాజకీయాల్లో గొప్ప స్థాయికి ఎదిగిన డాక్టర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శం. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారు అని అన్నారు. అంబేద్కర్‌ను భారత దేశానికి దిక్సూచిగా కొనియాడారని, ఆయన రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. అంబేద్కర్ సేవలు అన్ని వర్గాల ప్రజలకు ఎనలేనివి. ఆయన జీవితమంతా సమాజ అభ్యుదయమే ధ్యేయంగా గడిపారు. ప్రజల్లో సమతా భావాన్ని నింపి, రాజ్యాంగ రూపంలో బడుగు వర్గాలకు రక్షణ కల్పఅని వివరించారు. అక్షరమే ఆయుధంగా, ఆత్మవిశ్వాసమే ఇంధనంగా జీవించిన డాక్టర్ అంబేద్కర్, కుల నిర్మూలనకు శ్రమించిన మహోన్నత వ్యక్తి. ఆయన అడుగుజాడల్లో నడవడానికి అందరూ కృషి చేయాలిఅని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, శుద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నివాళులర్పించడం నేను అదృష్టంగా భావిస్తున్నానని వంశీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, రాష్ట్ర సేల్స్ ఇంచార్జ్ పి సురేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయ రెడ్డి,ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్సీ పెంచలయ్య, నరసింహనాయుడు,జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం విజయకుమార్, జిల్లా కార్యదర్శి పరుశురాం,చిలుకా ప్రవీణ్ కుమార్, కుప్పా ప్రసన్న, మోర్చా అధ్యక్షులు కరణం సుభాషిని ,అశోక్ నాయుడు, లెక్కల రాజశేఖర్ రెడ్డి,మండల అధ్యక్షులు పద్మ ,మింగా కిరణ్, హర్ష, వెంకటేశ్వర్లు, మారం కృష్ణ, సుబ్బారావు, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.



# రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభిస్తున్నాం

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 14)

గత ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తున్నామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చెప్పారు. సోమవారం ఉదయం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని వి ఆర్ సి కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున ఉన్న పేద వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. సమాజంలో నెలకొన్న సామాజిక, ఆర్థిక అసమానతలను రూపుమాపి సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని గుర్తు చేశారు. అంబేద్కర్ స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం తమ కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, గత ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, ఎస్సీ కార్పొరేషన్, ఎస్టీ కార్పొరేషన్ లను తిరిగి ప్రారంభించి ఆయా వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు సోమిరెడ్డి చెప్పారు. ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించామని, వారి సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా తామంతా పని చేస్తూ వారికి అండగా ఉంటామని ఈ సందర్భంగా సోమిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి, జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, పలువురు ప్రజా ప్రతినిధులు, పలు సంఘాల నాయకులు, అధికారులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు పేద వర్గాల కోసం అంబేద్కర్ చేసిన కృషిని, పోరాటపటిమను, ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని అందించిన ఆయన మేదోసంపత్తిని కొనియాడారు. అనంతరం పలు సంఘాల నాయకులతో కలిసి ఎమ్మెల్యే సోమిరెడ్డి, కలెక్టర్ ఆనంద్ కేక్ కట్ చేసారు, వాకర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన అల్పాహారం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిడి శోభ రాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర రెడ్డి, పలు ప్రజాసంఘాల, ఎస్సీ సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.





## వాసని విద్యానికేతన్ నందు అంబేద్కర్‌కు ఘన నివాళి

స్థానిక మార్కాపురం నందు వాసవి విద్యానికేతన్




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 14)

డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కి ప్రిన్సిపల్, డైరెక్టర్ అయిన కే రంగయ్య ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురించి మాట్లాడుతూ ఆయన దేశానికి చేసిన సేవలు వెలకట్టలేని వని ముఖ్యంగా రాజ్యాంగ రచనలో -ముఖ్య పాత్రను పోషించడం, అట్టడుగు బడుగు వర్గాల కోసం చేసిన కృషి, అంటరాని తనం కారణంగా వారి బాధలను కష్టాలను అర్థం చేసుకుని రాజ్యాంగ ప్రణాళిక చేశారని రంగయ్య వివరించారు. అట్టడుగు వర్గాల విద్య, ఉద్యోగ అవకాశాల కోసం కృషి చేశారని చాలా ఏఓ రంజిత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని ఆయనకు పూలమాల వేసి నివాళులర్పించారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో సమాజానికి మంచి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 14)

సోమవారం ఉదయం నెల్లూరు నగరంలోని మద్రాస్ బస్టాండ్ సమీపంలో గల సాంఘిక సంక్షేమ వసతి గృహ సముదాయంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, పలు సంఘాల నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతి ప్రజ్వలనతో జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ కృషి వలన దేశంలో సమూల మార్పులు వచ్చాయని కలెక్టర్ అన్నారు. విద్యార్థులందరూ కూడా అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని, పేద వర్గాల అభ్యున్నతికి ఆయన అందించిన రాజ్యాంగం ద్వారా ప్రసాదించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ బాగా చదువుకోవాలని, చదువు ద్వారా సమాజ హితం కోసం తమ వంతు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ చెప్పారు. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. జిల్లాలోని 62 సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో 9.32 కోట్లతో మరమ్మతులు, మరుగుదొడ్ల నిర్మాణం, విద్యుత్, దోమతెరలు ఏర్పాటు మొదలైన కనీస వసతుల కల్పనకు పనులు ప్రారంభించినట్లు చెప్పారు. రెండు నెలల్లోనే ఈ పనులన్నీ పూర్తవుతాయని కలెక్టర్ చెప్పారు. అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం ఏర్పాటుకు ఇప్పటికే ప్రభుత్వానికి 5.50 కోట్లతో రివైజ్డ్ ఎస్టిమేషన్ పంపించామని, జిల్లాకు చెందిన మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, నారాయణ కూడా ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సోషల్ వెల్ఫేర్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామితో కూడా మాట్లాడినట్లు చెప్పారు. ఈ సంవత్సరంలోనే ఈ భవనాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే గతంలో సిజెఎఫ్ఎస్ భూములను రద్దుచేసినప్పుడు 70 శాతం లబ్ధిదారులకు మాత్రమే పట్టాలు అందించామని, వివిధ రకాల కారణాలతో సుమారు 30 శాతం మందికి పట్టాలు ఇవ్వలేదన్నారు. అసైన్మెంట్ రివ్యూ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, ప్రభుత్వం నుంచి కమిటీల ఏర్పాటుకు ఆమోదం రాంగానే మిగిలిన వారికి కూడా నూతనంగా డీకేటి పట్టాలిస్తామని కలెక్టర్ వెల్లడించారు. అలాగే ఈ హాస్టల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి కూడా చర్యలు చేపడతామని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులందరూ కూడా అంబేద్కర్ స్ఫూర్తితో బాగా చదువుకుని ప్రయోజకులు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలనే దేశంలో అణగారిన వర్గాలు ఉన్నత స్థాయికి చేరాయని చెప్పారు. సమాజంలో అసమానతలు, అంటరానితనం రూపుమాపేందుకు ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు.

అమాయకులైన, నిరక్షరాస్యులైన గిరిజనుల భూములను చాలామంది తమ స్వాధీనం చేసుకున్నారని సోమిరెడ్డి అన్నారు. 2016 వావిలేటిపాడులో సుమారు నాలుగు ఎకరాల భూమిని బడా నేతలు ఆక్రమించే ప్రయత్నం చేశారని, ఆ సమయంలో గిరిజనులకు అండగా నిలబడి కలెక్టరేట్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి సర్వే చేయించి ఆ భూములను గిరిజనులకు అప్పగించినట్లు చెప్పారు. నేడు ఆ భూములు కోట్లాది రూపాయలు విలువ చేస్తున్నాయని, అక్కడ డెయిరీ ఫాం ఏర్పాటు చేసుకుని గిరిజన కుటుంబాలు జీవనోపాధిని పొందుతున్నాయని సోమిరెడ్డి గుర్తు చేశారు. ఈ విధంగా జిల్లాలో చట్టాలపై అవగాహన లేక చాలామంది గిరిజనులు మోసపోతున్నారని, వారికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సోమిరెడ్డి చెప్పారు. తన నియోజకవర్గంలో చాలామందికి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు లేవని, దీంతో వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందలేకపోతున్నారని, అర్హత ఉండి కూడా పింఛన్లు తీసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆధార్ కార్డు లేని ఎస్సీ ఎస్టీల కోసం ప్రత్యేకంగా క్యాంపులు ఏర్పాటు చేసి మండలాల వారీగా ఆధార్ కార్డు ఇప్పిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే తోటపల్లి గూడూరులో ఆధార్ కార్డులు జారీ ప్రక్రియ పూర్తయిందని, ముత్తుకూరులో కొనసాగుతున్నట్లు చెప్పారు. అన్ని మండలాల్లో కూడా ప్రత్యేకంగా గిరిజనులకు ఆధార్ కార్డు ఇప్పించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. అలాగే సర్వేపల్లి నియోజకవర్గం లోని హాస్టళ్లలో కనీస వసతులు కల్పనకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు సోమిరెడ్డి చెప్పారు.

అనంతరం రిటైర్డ్ ప్రొఫెసర్ కుసుమ కుమారి, రిటైర్డ్ ఏఎస్ డబ్ల్యు ఓ ఖాసీం క్లాత్ బ్యాగులు, పెన్నులను విద్యార్థులకు అందించారు. అంబేద్కర్ జీవిత చరిత్ర పై భారత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల విజేతులైన విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. తొలుత పలు సంఘాల నాయకులు దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను, ఆయన భరించిన అవమానాలను, సాధించిన విజయాలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, ఎస్ డబ్ల్యూ హజరతయ్య, పలువురు ప్రజా సంఘాల నాయకులు పలు సంఘాల నాయకులు ఎలీషా కుమార్, సోమశేఖర్, రాజశిఖామని, బాల చెన్నయ్య, వెంకయ్య, కుడుముల సుబ్బారావు, దళిత బాబు, మంద పెంచలయ్య, శ్రీనివాస మాదిగ, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగు జాడలో నడవాలి

### అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఏప్రిల్ 14)

యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అంబేద్కర్ జీవిత చరిత్రను విద్యార్థినులు తెలిపారు. అనంతరం అధికారులు, నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఈ దేశంలో అంటరాని తనాన్ని దూరం చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్, భారత రాజ్యాంగం తుంగలో తొక్కిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం, ఎక్కడ కూడా ఎస్సీ,ఎస్టీ బీసీ, మైనార్టీ లోన్లు ఇవ్వకుండా పేదలను మోసం చేసింది వైసీపీ, కూటమి ప్రభుత్వంలోనే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, విద్యార్థులకు న్యాయం చేకూరుస్తున్నమన్నారు. దళితులను ఉన్నత స్థానంలో కూటమి ప్రభుత్వం నిలబెడితే వైసీపీ ప్రభుత్వంలో దళితులను హత్యలు చేసి డోర్ డెలివరీలు చేసిన ఘనత వ్వ ది అన్నారు. పేద, ధనిక తేడా లేకుండా, అగ్రవర్ణాలు, దళితులు తేడా లేకుండా సహపంక్తి భోజనం పెట్టిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు గారిదన్నారు. భారత రాజ్యాంగం పట్ల ఉన్న విశ్వాసంతో నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగు జాడలలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ జయంతి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 14)

మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి. ఎస్.ఎం.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్.జి.ఎల్.సుధారాణి అధ్యక్షతన చరిత్ర అధ్యాపకులు సిహెచ్ వెంకటేశ్వర్లు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అంబేద్కర్ అంటరానితనము, కుల వ్యవస్థ నిర్మూలన,కోసము కృషి చేశారు. దిగువ కులాల ప్రజల సమాన హక్కుల కోసము పోరాడుతూ, రాజ్యాంగ రచన చేసి, మొదటి న్యాయశాఖాధిపతిగా, సేవలు చేశాను. బహుమక ప్రజ్ఞాశాలి,భారతరత్న అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ,ఘన నివాళులు అర్పిస్తున్నానని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు సి. హెచ్.వెంకటేశ్వర్లు డాక్టర్ అంబేద్కర్ జీవితములో ముఖ్యమైన ఘట్టాలను ప్రస్తుతం విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని సామాజిక అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసీ యోగయ్య యాదవ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)

బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసీ యోగయ్య యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భముగా స్థానిక ఒంగోలులో హెచ్‌సీఎం జూనియర్ కళాశాల వద్ద ఉన్న డాక్టర్ అంబేద్కర్‌కి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప సంఘసంస్కర్త ఆయన పోరాట ప్రతిమను నేటితరం యువతకు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సెగ్గెమ్ శ్రీనివాసరావు, మాజీ జిల్లా అధ్యక్షుడు పీవీ శివారెడ్డి, బాపట్ల ఇన్చార్జి పీవీ కృష్ణారెడ్డి, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు పి లక్ష్మణ్, డి శివాజీ యాదవ్, మాకినేని అమర సింహా, దండు శ్రీనివాసరావు, పి మోజీ వీరభద్రచారీ, బీ విజయారావు, టి సత్యవతి, బి రాజశేఖర్, సింగోటి రాజేష్ వర్మ, పి దామోదర్, పి తిరుమల, దేగా సురేష్, అల్లరి రామయ్య, నన్నెపోగు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్ కనిగిరి నియోజకవర్గ వైయస్‌ఆర్‌సీపీ ఇంచార్జి

### దద్దాల నారాయణ యాదవ్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 14)

భారత రాజ్యాంగ రూపశిల్పి, దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కనిగిరి నియోజకవర్గం వైయస్‌ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ కొనియాడారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఒంగోలు బస్టాండ్‌లోని విగ్రహానికి వైసీపీ శ్రేణులతో కలిసి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప దార్శనికుడని, దేశంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు..అట్టడగుడు, పేద కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ ఎన్నో కష్ట, నష్టాలు ఎదుర్కొని ప్రపంచ మేధావిగా గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు..అంబేద్కర్ జీవితం యువతకు ఆదర్శనీయం కావాలన్నారు..ఇలాంటి మేధావి మన దేశంలో జన్మించడం మనందరికీ గర్వకారణమన్నారు. అంబేద్కర్ భావజాలం, ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సమాజంలో అంటరానితనం నిర్మూలనకి అక్షరమనే ఆయుధాన్ని ఎక్కుపెట్టిన దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని, నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన అంబేద్కర్ గారిపై గౌరవాన్ని ఇనుమడింపచేస్తూ భావి తరాలకు గుర్తుండేలా విజయవాడలో జగనన్న ప్రభుత్వం 206 అడుగుల స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్‌ను ఏర్పాటు చేయడం రాష్ట్రానికే కాదు, దేశానికీ తలమానికమని, ఆయన స్ఫూర్తితో జగనన్న సంక్షేమ పాలన సాగిందని ఇంచార్జి దద్దాల నారాయణ అన్నారు.. అంబేద్కర్ జయంతి సందర్భంగా అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్య నారాయణ రెడ్డి,అబ్దుల్ గఫార్,మడతల కస్తూరి రెడ్డి,దంతులూరి ప్రకాశం,పెరుగు. మురళీకృష్ణ,చింతగుంట్ల. సాల్మన్ రాజ్,రాచపూడి మాణిక్యాలరావు, పోలు జయరామి రెడ్డి,సిరుప గోవర్ధన్ రెడ్డి,వైఎం సరిత,పులి శాంతి,తమ్మినేని సుజాత,కటికల వెంకటరత్నం,ఆవుల భాస్కర్ రెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, కామిశెట్టి దీప, ఎ.నాగమణి, యక్కంటి శ్రీనివాసుల రెడ్డి,ఆవుల కృష్ణారెడ్డి,పల్నాటి భాస్కర్ రెడ్డి,పోలక సిద్దారెడ్డి,పులి శ్రీనివాసులు రెడ్డి,షేక్ లతీఫ్,సయ్యద్ ఖాలాక్,రమణారెడ్డి,చింతం శ్రీనివాసులు,నరాల కొండారెడ్డి, షేక్ జిలాని,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, సైకం ఏడుకొండలు రెడ్డి,తూము వెంకట కృష్ణారెడ్డి,దాసరి మాల్యాద్రి, రామనబోయినశ్రీనివాసులు,మితికెల గురవయ్య,భువనగిరి వెంకటయ్య, షేక్ రహీం, అమరనాథ్ రెడ్డి,శ్రీరామ సతీష్,షేక్ నాయబ్ రసూల్,గూడూరి అబ్రహం లింకన్,యర్రబల్లి దేవరాజ్,ఎరువా వెంకటేశ్వర రెడ్డి,సంగటి మహేంద్ర రెడ్డి,మాదాల వెంకటేశ్వర రెడ్డి,దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి,శ్యామల సాంబిరెడ్డి,దాసరి మాల్యాద్రి,తాతపూడి శ్యాం,ఏకుల సుబ్బారెడ్డి, ఎల్ నరసింహ రెడ్డి,గూడూరి అనిల్ బాబు,మూలే గోవింద రెడ్డి,తడికమళ్ళ వెంకటేశ్వర్లు,భూమిరెడ్డి కొండారెడ్డి,ముల్లంగి శ్రీహరి రెడ్డి,మూలే రాజశేఖర్ రెడ్డి,చింతగుంట్ల కిషోర్ బాబు,దానయ్య,బలసాని యెహోశివా,బలసాని సన్నీ, పలుకూరి భాస్కర్,షేక్ రహిమాన్, మడతల వెంకటేశ్వర రెడ్డి,షేక్ ఖాసీంవలి, ఖాదర్ జిలాని,షేక్ మున్నా,గుదే బాలకృష్ణ,గుదే శ్రీను,గుదే రామసుబ్బయ్య,గుదే నాగేష్,పరిమి బ్రహ్మయ్య,గుదే రమణయ్య,ఏనుగంటి వెంకటేశ్వర్లు,గుదే మాలకొండయ్య, మల్లెబోయిన చిన్నయ్య,నాలి రవి,పి.రణధీర్ రెడ్డి,గుదే రామయ్య,వై.సౌర్య,షేక్ నాయబ్ రసూల్,దర్శి ఫణి కుమార్,బాలిరెడ్డి, షేక్ నాగూర్ వలి,మురళి యాదవ్,చైతన్య రెడ్డి,అంజి, ఫనింద్ర,మోహన్,బలసాని బేబీ రాజ్,బలసాని సుకుమార్,కంటూ కేశవ,ఈర్ల శ్రీను,షేక్ షకీలా, సుస్మిత,భారతి,మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.





## బకింగ్ హామ్ కెనాల్‌పై రోడ్డు, బ్రిడ్జి నిర్మించాలి

### కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరిన ఎంపీ మాగుంట



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)

కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఒంగోలు మండలం గుండాయపాలెంలోని బకింగ్ హామ్ కెనాల్‌పై 17 కోట్ల రూపాయలతో రోడ్డు, బ్రిడ్జి నిర్మించాలని కోరారు. అలాగే ప్రకాశం జిల్లా వెనుకబడిన జిల్లా అని ముఖ్యంగా ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంలో పశ్చిమ ప్రాంతం బాగా వెనబడి ఉందని, ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించాలని కోరారు.

## జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 14)

స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల లో ఎన్ఎస్-ఎస్, ఎసీసీ యూనిట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, అంతర్జాతీయ మేధావి భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా సోమవారం కళాశాల ప్రాంగణంలోని అంబేద్కర్ భవన్ నందు గల ఆ మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు, డీన్ డాక్టర్ ఎం మస్తానయ్య , వివిధ విభాగాధిపతులు పూల మాల తో ఘనంగా నివాళులు అర్పించారు. కళాశాల సాంకేతిక సలహాదారు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తమ సందేశంలో సమ సమాజ స్వాప్నికుడు. దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికివే మా ఘన నివాళులు. అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరుగని కృషి సల్పిన సంఘ సంస్కర్త భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అని వారి ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలపునిచ్చారు . అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అంబేద్కర్ లైఫ్ హిస్టరీ టాలెంట్ టెస్ట్ లో విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, ఐటీఐ ప్రిన్సిపల్ జోసఫ్, డాక్టర్ పీపీఎస్ నాయక్, వైవీ ఆది సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ పీవో సురేష్ కుమార్, ఎన్ఎస్ఎస్ ఏవో ఏఎన్‌వో కెప్టన్ అనిల్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో పాటు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి

(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఏప్రిల్ 14)



మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేత్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మండల ప్రత్యేక అధికారి వండర్ మెన్, ఎంపిపి ఆళ్ల సుబ్బమ్మ, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం





**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**
**తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**
**అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన**
**రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి**





(షణ్ముఖ వెలుగు , కందుకూరు, ఏప్రిల్ 14)

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఘనంగా నివాళులర్పించారు. కందుకూరు పట్టణంలోని పోస్ట్ఆఫీస్ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించబడిన పేరు డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ కేవలం ఒక న్యాయవాదిగా, రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, ఒక గొప్ప సంఘసంస్కర్తగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచారని కొనియాడారు. దళితుల విద్య, ఆర్థిక అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారు. మహిళల హక్కుల కోసం కూడా ఆయన గట్టిగా పోరాడారు. హిందూ సమాజంలోని కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయన చూపిన బాట నేటికీ మనకు మార్గదర్శకంగా ఉంటుందన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత .డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిద్దామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. తొలుత వలేటివారిపాలెం మండలంలో ఎమ్మెల్యే తన స్వగ్రామమైన బడేవారిపాలెంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఎమ్మెల్యే ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, రెబ్బవరపు మాల్యాద్రి, బద్దిపూడి శికామణి, పులి నాగరాజు, కావలి ఏసుదాసు, తలతోటి మస్తాన్, సుదర్శి శ్యామ్, చనమాల శ్రీధర్, పాలేటి కోటేశ్వరరావు, మట్టిగుంట శ్రీను, జంగాల లెనిన్ బాబు, కోటపూరి శ్రీను, నత్త తిరుమలరావు, లింగాబత్తిన మాల్యాద్రి, దాసరి ప్రమోద్, బండ్లమూడి రామయ్య, బడేవారిపాలెం సర్పంచ్ దార్ల కోటేశ్వరమ్మ, దార్ల సుబ్బారావు, మణికే మాల్యాద్రి, పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, అత్తంటి శ్రీహరి నాయుడు, చుండూరి శ్రీను, షేక్ రూబీ, షేక్ సలాం, మూస కల్లూరి శైలజ, ఏస్తేరమ్మ, ద్రాక్షాయిని, అశ్విని, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## భీమవరం గ్రామపంచాయతీలో ఘనంగా అంబేద్కర్ జయంతి





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 14)

మండలంలోని భీమవరం గ్రామ పంచాయతీ నందు సోమవారం సర్పంచ్ అధ్యక్షతనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం నకు గ్రామ సర్పంచ్ మేడిద రాజమ్మ, చెరువు ప్రెసిడెంట్ జాజుల రవి, చలపతి పంతులు, కె వి వెంకట రామరాజు, పంచాయతీ కార్యదర్శులు ఏ అంజయ్య, షేక్ నవీద్, సచివాలయం సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, పొదుపు విఓలు గ్రామ ప్రజలు, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహానికి వైసీపీ నాయకుల నివాళి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 14)

మండల కేంద్రమైన ఉలవపాడులో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఉలవపాడు మెయిన్ రోడ్డు సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి ,మండల వైసీపీ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఆ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, జిల్లా ఎంప్లాయిస్ , పెన్షర్ల వింగ్ అధ్యక్షుడు యం. అదాం య.సి.సెల్ నాయకులు కె శ్రీనివాసులు,ఎ బ్రహ్మయ్య,జెసి యస్ కన్వీనర్ వై. ధనకోటి,నియోజకవర్గ ముస్లీం నాయుకులు యస్.డి ఫజిల్, యూత్ నాయకులు యన్.నవీన్, మండల నాయకులు,జాలరావు, వి.రమేష్ వర్మ , జె. అనురాధ యం.సుబ్బారావు,సిహెచ్.శ్రీను మండల ముస్లిం మైనారిటీ నాయకులు యస్ కె.దస్తగిరి, యస్ డి సుల్తాన్,యస్.సుధాకర్, ఆర్.శివ,కె.వెంకటేశ్వర్లు, యం.సుమన్,వై మాదవ, తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు ఆదర్శనీయం

**అంబేద్కర్ గారు గొప్ప సంఘ సంస్కర్త**
**ఆయన పోరాట ప్రతిమను నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలి**
**అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఒంగోలులోని హెచ్ సి యం కళాశాల ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహమునకు, జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి జిల్లా ఎస్పీ , పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం భారత దేశం శాంతి, అభివృద్ధి, సమతుల్యంవైపు ప్రయాణిస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందంటే అది ఆనాడు దార్శనికుడు అయినా అంబేద్కర్ గారి ఆధ్వర్యంలో లిఖించబడిన ప్రస్తుత రాజ్యాంగం కారణమని, ఒక కుల మత అభివృద్ధికేకాకుండా సమాజం క్షేమం కోరి ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించారన్నారు. అంబేద్కర్ గారు గొప్ప విద్యావేత్త, మహా జ్ఞాని, న్యాయవాది, సంఘ సంస్కర్త, రాజనీతిజ్ఞుడని, దేశ ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో, పరస్పర గౌరవంతో వసుధైక కుటుంబంలా కలిసిమెలసి జీవించాలని, పేదలు, బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడ్డారని, అంటరానితనం, వివక్ష నిర్మూలించాలని అలుపెరగని పోరాటం చేసిన కృషీ వలుడని కొనియాడారు. అంబేద్కర్ చదువుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, ఎన్నో కష్టాలు ఎదురైనా ఎంతో పట్టుదలగా చదువుకున్నారని, ప్రతి ఒక్కరూ చదువుకు ప్రాముఖ్యత ఇవ్వాలని దాని ద్వారానే మార్పు వస్తుందన్నారు. నేటి తరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలన్నారు. చట్టం ముందు అందరూ సమానం అనే తిరుగులేని హక్కును ఈ దేశపౌరులందరికీ రాజ్యాంగం ద్వారా ప్రసాదించిన మహామనిషని, ఈ హక్కును పరిరక్షించటంలో పోలీసు శాఖ నిత్యం పని చేస్తుందన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ఆయన ఆశయాలను, ఆకాంక్షలను నెరవేరేలా అందరూ పాటుపడాలని, సమ సమాజ స్థాపనకు, దేశ ప్రగతికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, మహిళ పియస్ డిఎస్పీ రమణ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, మహిళా పియస్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఒంగోలు తాలూకా సీఐ అజయ్ కుమార్, ఒంగోలు సిసిఎస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణ రెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.







## లేబూరుకు కొండ్రెడ్డి పరామర్శ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 14)

మాజీ కార్పొరేటర్ లేబూరు పరమేశ్వర్ రెడ్డిని నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సోమవారం కోడూరుపాడులోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఇటీవల సీనియర్ నాయకులు పరమేశ్వర్‌రెడ్డి కాలుకు శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పార్టీ నాయకులకు కలిసి ఆయనను పరామర్శించి ఆరోగ్యంపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం శ్రీనివాస్, ఏసునాయుడు, నాగ శ్రీనివాసులురెడ్డి, బొమ్మి వెంకారెడ్డి, బొమ్మి శ్రీనివాస్‌రెడ్డి, దొడ్ల సునీల్, బొమ్మి శ్రీనివాస్‌రెడ్డి, మొలకయ్య, సురేష్, తదితరులు ఉన్నారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించిన కొండ్రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 14)

భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నెల్లూరు నగరంలోని వీఆర్సీ సెంటర్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ క్యాంస విగ్రహానికి నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, సిహెచ్ హరిబాబు యాదవ్, ఏసునాయుడు, బద్దెపూడి రవీంద్ర, నాగ శ్రీనివాసులు రెడ్డి, షేక్ మొయినుద్దీన్, గణేష్, బెల్లంకొండ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఏప్రిల్ 14)

యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలు కనబరచిన విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులను అభినందించారు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు.ఈ సందర్భంగా విద్యార్థులకు గోల్డ్ మెడల్స్‌ను బహూకరించి, వారి తల్లిదండ్రులను సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, కూటమి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విఆర్‌సీ సెంటర్‌లో అంబేడ్కర్ జయంతి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 14)



నెల్లూరు జిల్లాలోని విఆర్‌సీ సెంటర్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర, నెల్లూరు నగర మున్సిపల్ కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిలో నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి జై వర్ధన్‌తో కందుకూరు నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు చేవూరి శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉలవపాడు పంచాయతీలో అంబేద్కర్ జయంతి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 14)



మండల కేంద్రమైన ఉలవపాడు పంచాయతీ సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా టిడిపి అధ్యక్షుడు రాచగల్లు సుబ్బారావు ఆధ్వర్యంలో ఉలవపాడు మెయిన్ రోడ్డు సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఖాదర్ భాషా కుటుంబాన్ని పరామర్శించిన చింతలచెరువు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 14)

18వ వార్డు వైసీపీ మైనారిటీ నాయకులు ఖాదర్ భాషా అకాల మరణం తెలుసుకుని మాజీ ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, కనిగిరి నియోజకవర్గ వైసీపీ నాయకులు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో పాటు మాజీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పెరుగు మురళి కృష్ణా యాదవ్, వైసీపీ మహిళా అధ్యక్షులు కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, నియోజకవర్గం మున్సిపల్ విభాగం అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, మాజీ అంజుమాన్ కమిటీ అధ్యక్షులు లతీఫ్, వైసీపీ నాయకులు విరంరెడ్డి బ్రహ్మారెడ్డి,ముత్యాల శ్రీను, మురళి యాదవ్, పండు, వెంకటేశ్వర్లు, అంజి, ఫణింద్ర, అమర్నాథ్‌రెడ్డి (నాని), తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఏప్రిల్ 14)

మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హనుసందీప్, ముఖ్య అతిథిలు గా మండల టిడిపి అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు మురహరి నరసయ్య, కత్తి.తిరుపాలు, ప్రముఖ కాంట్రాక్టర్ బూసి రామకోటిరెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, రామినేని దయానందం (టీచర్), టిడిపి ఉపాధ్యక్షులు చావల చిన్న వెంకటేశ్వర్లు, టిడిపినియోజకవర్గ రైతు ఉపాధ్యక్షులు గాయం రామిరెడ్డి, హనుమంతునిపాడు ఉప సర్పంచ్ కత్తి కిషోర్, టిడిపి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాతపూడి బుజ్జి, మండల తెలుగు యువత అధ్యక్షులు తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, గంటా రవి, దుగ్గెంపూడి అంకిరెడ్డి, దొడ్డిచింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, రాబర్ట్ కాటేపల్లి, చిన్న ఆవులయ్య, (ఉస్తెల లక్ష్మి నారాయణ బ్యాంకు ఆఫ్ ఇండియా) వేసపోగు రాజేష్, మురహరి శ్రీనివాసులు, మురహరి శ్రీరాములు, కత్తి జకరయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, అంబేద్కర్ అభిమానులు, మేధావులు అధికారులు ప్రజలు విరివిగా పాల్గొని ఘనంగా నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## మండల రెవెన్యూ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 14)

మండల కేంద్రమైన ఉలవపాడు రెవెన్యూ కార్యాలయంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ సింహాద్రి, వీఆర్వో పవన్ కుమార్, ఆత్మకూరు వీఆర్వో శ్రీహరి, భీమవరం వీఆర్వో పేరయ్య, కరేడు వీఆర్వో శిల్ప, చాకిచెర్ల వీఆర్వో మోహన్ రావు, వీరేపల్లి వీఆర్వో శ్రీనివాసులు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ఉన్నంతకాలం

# అంబేద్కర్ పేరు చిరస్థాయిగా నిలచి ఉంటుంది

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 14)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మార్కాపురం నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటిగా మార్కాపురం పట్టణంలోని కంభం రోడ్ లో వేములకోట వద్ద ఉన్న నూతనంగా స్థాపించిన పగడాల లక్ష్మిరెడ్డి గారి హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భారతరత్న కీర్తిశేషులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జన్మదిన వేడుకల సందర్భంగా మార్కాపురం మున్సిపాలిటీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీసీ కార్పొరేషన్ సౌజన్యంతో స్వయం ఉపాధి నిమిత్తం మహిళలకు మార్కాపురం పట్టణంలోని 17 వ సచివాలయంలో ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడారు. మహిళల సాధికారికత పట్ల తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ప్రతి మహిళ స్వయం ఉపాధితో ఎదగడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలియజేశారు. అనంతరం పొదిలి మండల కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం పొదిలి మండల కార్యాలయంలో 2024- 25 ఆర్థిక సంవత్సరమును గాను మంజూరైన కార్పొరేషన్ లోన్ లబ్ధిదారులకు సంబంధిత మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ఉన్నంతకాలం భారత ప్రజలు మరిచిపోరని భవిష్యత్ తరాలకు ఏమి అవసరమో ముందే అలోంచించి గుర్తించి రాజ్యాంగాన్ని రచించారని వారి దార్శనికత వచ్చే తరాలకు ఆదర్శప్రాయాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ తెలుగుదేశం నాయకులు, పొదిలి మండలం తెలుగుదేశం నాయకులు, కార్పొరేషన్ సబ్సిడీ లోన్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి అంబేద్కర్



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 14)

భారతదేశ చరిత్రలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ అన్నారు. భారత సమాజంలోని అంటరానితనం, కుల నిర్మూలన కోసం, అసమానతలు రూపుమాపడానికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా ఆర్థికవేత్తగా సంఘసంస్కర్తగా రాజకీయ నాయకుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని ఆయనను యువత స్ఫూర్తిగా తీసుకోని ఆశయాలను కొనసాగించాలని కోరారు. ది.14-04-2025 న సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ పల్నాడు జిల్లా ,పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు అధ్యక్షతన నరసరావుపేట పట్టణంలో జరిగిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదట నరసరావుపేట లోని గడియార స్తంభం దగ్గర ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొనసాగిద్దాం అంబేద్కర్ ఆశయాలను అంటూ నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ప్రభుత్వ వి ప్ జీవి ఆంజనేయులు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు డిఆర్ఓ మురళి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్, ప్రజా ప్రతినిధులు ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వ అధికారులు ,అంబేద్కర్ వాదులు విద్యార్థులతో కలిసి పల్నాడు జిల్లా కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. జాషువా కన్వెన్షన్ హాల్లో తలపెట్టిన అంబేద్కర్ 134వ జయంతి సభలో జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బర్త్ డే కేకు కట్ చేశారు. అందరికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండలంలో అంబేద్కర్ జయంతి



(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, ఏప్రిల్ 14)

మండలంలో బాబాసాహెబ్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత రైతు, ఎస్.సీ, ఎస్.టి, బీ.సీ, మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గుంటగాని పేతురు పీసీపల్లి మండల కేంద్రంలో డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహనికి గజమాలతో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పేతురు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పి.సి. పల్లి మండల పరిధిలో నాయకులు, దళిత బిడ్డలు అందరూ కలిసి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల వల్లనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు సమాజంలో ఉన్నతంగా జీవిస్తున్నారు. దానికి ముఖ్య కారణం ఆ మహనీయుడు. కేవలం దళిత జాతికి మాత్రమే గాక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలందరికీ బాబా సాహెబ్ దేవుడు అని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే నేడు విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగాలు, ఈ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పదవులు అందరికీ అందుతున్నాయంటే దానికి ముఖ్య కారణం ఆ మహానుభావుడు రాసిన రాజ్యాగం. కనుక అంబేద్కర్ ఆశయాలను సమాజంలో అందరికీ అవగాహన కల్పించి వారిని చైతన్య పరచడమే డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్‌కి మనమిచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని పేతురు, రాష్ట్ర యువత అధ్యక్షులు గుంటగాని.రాంప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురహరి శ్రీనివాసులు, పీసీ పల్లి మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, ప్రకాశం జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కోమటికుంట్ల.వీరయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కనపర్తి. సామ్సన్, స్థానిక నాయకులు పులి ప్రతాప్ , గుంటగాని జోసెఫ్, ఎబిలైజర్, మాజీ ఎంపీటీసీ మాలకొండయ్య, పెద్ద ఇర్లపాడు మాజీ సర్పంచ్ గోపిరెడ్డి నరసింహారెడ్డి, పాలూరి మహేంద్ర, గురవయ్య, స్థానిక సంఘ సభ్యులు పాల్గొని అంబేద్కర్‌కి ఘనంగా నివాళులర్పించారు.

## ప్రకాశం జిల్లా కమ్మవారి సేవాసంఘం వితరణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)

అద్దంకి మండలం శాంతి నగర్ కు చెందిన ఆళ్ల రామారావు కు జీవనోపాధి నిమిత్తం 40 వేల విలువచేసె టిఫిన్ బండిని ప్రకాశం జిల్లా కమ్మవారి సేవాసంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ అందజేశారు. ఈసందర్భంగా మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యా, వైద్యం, ఉపాధి, క్రీడలు అభివృద్ధికి కమ్మవారి సేవాసంఘం కృషిచేస్తుందని అన్నారు. ఈసందర్భంగా గుంటిగంగ కమ్మవారి సేవాసంఘం వారికీ శాశ్వత అన్నదానం నిమిత్తం లక్ష రూపాయలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో చిడిపోతువేంకటేశ్వర్లు, కాట్రగడ్డ రఘుపతిరావు, ఆలా హనుమంతరావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, పావులూరి బాపయ్య చౌదరి, మండవ సుబ్బారావు, బొడ్డపాటి వెంకట్, గోగినేని శ్రీనివాసరావు, వడ్డెంపూడి సుజాత, మోటుపల్లి వెంకటేశ్వర్లు చౌదరి, కోచూరి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

**శివశక్తి ఫౌండేషన్ తరపున సివిల్స్ స్కాలర్‌షిప్‌లు ప్రారంభం**



## అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా కూటమి పాలన

## అంబేద్కర్ జయంతి సందర్భంగా చీఫ్ విప్ జీవీ ఘన నివాళి

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 14)

భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగానే రాష్ట్రంలో కూటమి పాలన సాగుతోందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గత వైకాపా ప్రభుత్వం ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను కాలరాసిందని, వాటిని పునరుద్ధరించడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం వినుకొండ పట్టణం నరసరావుపేట రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆదర్శాలను ఆచరణలో పాటించడమే ఆయనకు నిజమైన నివాళి అని, అందరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని, నిరుపేద కుటుంబంలో జన్మించినా అంటరానితనం, అసమానతలను అధిగమించి భారతరత్నంగా ఎదిగారని కొనియాడారు. అనేక దేశాల రాజ్యాంగాలు అధ్యయనం చేసి, భిన్న సంస్కృతులు, మతాలున్న భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. దళితులు, బీసీలకు రిజర్వేషన్లు, సమాజంలో అసమానతల తొలగింపునకు పునాది వేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అందుకే తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తోందని, సీఎం చంద్రబాబు అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. మరీ ముఖ్యంగా గురుకుల విద్యా విధానాన్ని బలోపేతం చేసి, ఏపీని దేశానికే ఆ విషయంలో ఆదర్శంగా నిలిపినట్లు తెలిపారు. ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అమలు, నిరుద్యోగ యువతకు లక్షల ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గత వైకాపా ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్యాన్ని గౌరవించలేదని, ఎస్సీ, బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా, గురుకుల పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కూడా అందించలేదని విమర్శించారు జీవీ. దీనికి భిన్నంగా కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయం, అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. యువత అందరు కూడా అంబేద్కర్ ఆశయ సాధనకు యువత నడుం బిగించాలని, నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. అట్టడుగు వర్గాల విద్యార్థులు నాణ్యమైన విద్యను అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని, అందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ చైర్మన్ దస్తగిరి,బిజెపి నాయకుల లెనిన్, జనసేన నాయకులు నిస్సంకర శ్రీనివాసరావు,ఆయబుఖాన్,పివి సురేష్ బాబు, కొమ్ము తోటి పౌల్, దాసయ్య, దాసరి కోటేశ్వరరావు, పత్తి పూర్ణ, రెడ్డి నగేష్, నందు నరసింహారావు, బర్మా, ఆచారి, అమెజాన్, కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం చీఫ్ విప్ కార్యాలయంలో కూటమి నాయకులు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, చిత్రపటానికి నివాళులర్పించారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# సామాజిక న్యాయానికి కూటమిప్రభుత్వం కట్టుబడి ఉంది



**శివశక్తి ఫౌండేషన్ తరపున సివిల్స్ స్కాలర్‌షిప్‌లు ప్రారంభం**
**నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో**
**అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జీవీ ఆంజనేయులు**





**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 14)**

రాష్ట్రంలో సామాజిక న్యాయానికి కూటమిప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ ఆశయాల్లోనే ఈ సంకల్పం ఉందన్న ఆయన పల్నాడు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ యువత కోసం తమ శివశక్తి ఫౌండేషన్ తరపున సివిల్స్ స్కాలర్‌షిప్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని పల్నాడు కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్స్‌కు సన్నద్ధమయ్యే దళిత, బీసీలకు ప్రత్యేక స్కాలర్‌షిప్‌ను ఈ సందర్భంగా ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దళితవిద్యార్థుల్ని ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తీర్చిదిద్దడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడాలి మనసారా కోరుకుంటున్నా అని తెలిపారు. ముందుగా జిల్లాలో, తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తాం. ప్రతిభ ఉన్న వారి అవకాశాలకు పేదరిక అడ్డు కావొద్దని లక్ష్యంతో శివ శక్తి ఫౌండేషన్ తరపున ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నామ ని అన్నారు. అంబేద్కర్ వంటి దేశభక్తుడు, రాజకీయవేత్త, రాజ్యాంగ నిర్మాత. సంఘసంస్కర్తలు చాలా అరుదుగా ఉంటారన్నారు. పేద, ధనికుల మధ్య అంతరం తగ్గాలని అంబేద్కర్ నిరంతరం కోరుకునే వారని, ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలోనూ అదే చెప్పారన్నారు. అంబేద్కర్, జ్యోతిరావు పూలే ఆశయాలను తెలుగుదేశం పార్టీ సాధిస్తుందని ప్రకటించారని గుర్తు చేశారు. అన్నట్లే పేదల అభివృద్ధికి బాటలు వేశారని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచారన్నారు. సీఎం చంద్రబాబు అదేబాటలో దళితుల, బీసీల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. వారి మేలు కోసం విద్యనే సరైన సాధనంగా గుర్తించి, గురుకుల పాఠశాలలు అభివృద్ధి చేశారన్నారు. అంబేద్కర్‌కు గుర్తుగా రూ. 100కోట్లు, రాజధానిలో 20 ఎకరాల భూమి కేటాయించి స్మృతివనం ఏర్పాటు చర్యలు తీసుకున్నారన్నారు. కానీ చంద్రబాబు మొదలు పెట్టిన ఆ పనులను గత వైకాపా ప్రభు త్వం అయిదేళ్లు పక్కన పెట్టేసిందని, అంబేద్కర్ విదేశీవిద్య పేరు కూడా మార్చి జగన్ పేరు పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ గొప్పతనం తెలియని అసమర్థులు వైకాపా వాళ్లని ఎద్దేవా చేశారు. ఆ పరిస్థితి మార్చేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. బడ్జెట్లోను ఎస్సీల కోసం రూ. 20వేల 281కోట్లు కేటాయించారన్నారు. దళితులు, బీసీల్ని ముందుకు తీసుకుని వెళ్లడానికి విద్యలో నీట్ శిక్షణ కేంద్రాల్ని ప్రారంభించారని, సివిల్ పరీక్షల కోసం కూడా ప్రభుత్వ ఖర్చులతో కోచింగ్ ఏర్పాటు చేశారని తెలిపారు. గత ప్రభుత్వం ఇవన్నీ ఎందుకు చేయలేక పోయిందో ఉద్యమ నాయకులు ఆలోచించాలని కోరారు. 2047లో కూడా పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నారని, పీ-4 విధానాన్ని తీసుకుని వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, కలెక్టర్ పి.అరుణ్ బాబు, తితిదే పాలకమండలి సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణమూర్తి మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జీవీ ఆంజనేయులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర బుక్ లెట్ ను ఆవిష్కరించారు.

## అల్లినగరం హైస్కూల్లో అంబేద్కర్ జయంతి



**(షణ్ముఖ వెలుగు, కొమరోలు, ఏప్రిల్ 14)**

మండలంలోని అల్లినగరం శ్రీ మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మరియు ఉపాధ్యాయులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జోహార్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ మేధావి అందరివాడు హక్కుల సూర్యుడు భారత రాజ్యాంగ నిర్మాత ఆర్థిక నిపుణులు మహా మేధావి మరియు భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్‌గా సేవలందించిన మహనీయుడు భారతదేశం మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా పని చేసిన గొప్ప వ్యక్తి , దేశంలో అంటరానితనం కుల నిర్మూలనకై ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటనారాయణ, కోటేశ్వరరావు, సుజాత ,చంద్రమోహన్ ,ప్రకాశరావు, శివరాం, గురువయ్య, సిబ్బంది పకీరయ్య, అశ్విని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో అంబేడ్కర్‌కు నివాళి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)**

భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆద్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి అర్పించారు. అనంతరం పలువురు నేతలు డాక్టర్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ప్రసంగించారు. పీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, మానవ హక్కుల పరిరక్షణలో ఆయన పాత్రను భవిష్యత్ తరాలు గుర్తించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అంబేద్కర్ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందన్నారు. డిసిసి అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ అంబేద్కర్ పోరాటం వల్లే నేడు అణగారిన వర్గాలకు రాజ్యాంగ హక్కులు లభించాయి. ప్రతి కాంగ్రెస్స్ కార్యకర్త సామాజిక న్యాయంపై కట్టుబాటుతో ఉండాలి. యువత అంబేద్కర్ చరిత్రను అధ్యయనం చేసి, సామాజిక మార్పుకు శ్రమించాలి.

సంతనూతలపాడు కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్ మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గం కేవలం ఎస్సీ వర్గాలకు మాత్రమే కాదు, దేశ సమగ్ర అభివృద్ధికి మార్గదర్శకంగా ఉందన్నారు. దేశం అంతటా బుద్ధి, సమానత్వం, శాంతి పథాన్ని స్థాపించడానికి ఆయన చేసిన కృషి అనన్యసామాన్యం. కాంగ్రెస్ యువ నాయకులుగా మనం అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలోకి తీసుకురావాలన్నారు. జిల్లా పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మన్నం ప్రసన్నరాజు మాట్లాడుతూ డా. అంబేద్కర్ జీవితం ఎస్సీలకు కొత్త వెలుగు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తోందన్నారు. అంబేద్కర్ చూపిన దారిలో నడవడమే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు నట్టే సుబ్బారావు, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ సుదర్శి రవి, జిల్లా కేకేసీ చైర్మన్ ఉంగరాల శ్రీను, మాజీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రసూల్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు టీ. సుదీర్, గోరంట్ల కోటేశ్వరరావు, మద్దిపాడు మండల అధ్యక్షుడు కొనిజేటి గురుబాబు, మాజీ జెడ్పీటీసీ బొద్దు సతీష్, పైనం మధు, ఈమని కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## శ్రీ గుంటి గంగ భవాని అమ్మవారి తిరునాళ్లు సందర్భంగా
# భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**తిరునాళ్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు**
**తిరునాళ్లలో దొంగతనాలు, అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా**









**(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 14)**

తాళ్లూరు మండలం, సోమవారపాడు, తూర్పు గంగవరం గ్రామ పరిధిలో వెలసిన శ్రీ గుంటి గంగా భవాని అమ్మవారి 100 వ వార్షిక తిరునాళ్ళ సందర్భంగా ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లు, తిరునాళ్ల చుట్టూ ఉన్న ప్రాంతాన్ని, వాహనాల పార్కింగ్ స్థలాలు మరియు భక్తులు గుమిగూడే ప్రాంతాలను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పరిశీలించారు. భక్తుల రద్దీని నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బందోబస్తు సిబ్బందికి జిల్లా ఎస్పీ పలు ముఖ్యమైన సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు కొరకు క్యూ లైన్లు పక్కగా నిర్వహించాలని, ఆలయం లోపల భక్తుల ప్రవేశం, మరల తిరిగి వెళ్లే మార్గాల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే తక్షణమే స్పందించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా ఉంచాలని ఆదేశించారు. మహిళా భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. జిల్లా ఎస్పీ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీ గుంటి గంగా భవాని అమ్మవారి 100 వ వార్షిక తిరునాళ్లకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో, వారి భద్రత మరియు సౌకర్యార్థం జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తుతో అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అసాంఘిక చర్యలకు అవకాశం లేకుండా పర్యవేక్షణ చేస్తున్నామని, దర్శనంలో భక్తులు తోపులాటలు లేకుండా తీరునాళ్లు ఘనంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. తిరునాళ్లు జరిగే ప్రాంతంలో సిసి కెమెరాల,డ్రోన్ కెమెరా నిఘా ఏర్పాటు చేసేమన్నారు. తిరునాళ్లకు వచ్చే భక్తులందరూ ప్రశాంతమైన వాతావరణంలో శ్రీ గుంటి గంగ భవాని అమ్మవారి దర్శించుకునేలా అన్ని చర్యలు తీసుకున్నామని, ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. భక్తులు కూడా పోలీసుల సూచనలు పాటిస్తూ, తమ విలువైన వస్తువుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ వి.వి రమణ కుమార్, దర్శి సీఐ రామారావు, తాళ్లూరు ఎస్ఐ మల్లికార్జున, దర్శి ఎస్ఐ మురళి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 14)**

మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ రచయిత అణగారిన వర్గాలలో సాంఘిక, రాజకీయ, నిత్య సమరశీలి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ గొప్ప యోధుడికి వైసీపీ నేతలు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి, షేక్ రఫీ, రేనమల అయ్యన్న, యరమాల నాగభూషణం, రావులకొల్లు బ్రహ్మానందం, వల్లూరు కోటేశ్వరరావు, షేక్ రహీం, వెంకటేశ్వర్లు, ఇశ్రాయేలు, ఆదిలక్ష్మి, ధరణి, బికారి, ఉచ్చులూరి రవీంద్ర, శ్రీరామ కుమారస్వామి, షేక్ అబ్దుల్ కలాం, లక్ష్మీ, ఖాజా హుస్సేన్, షేక్ బాబు, నర్సారెడ్డి, మల్లెబోయిన శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఏపీ ఎడిటర్స్, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఒంగోలులోని హెచ్‌సిఎం కాలేజీ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఉబ్బా అశోక్ బాబు, రాష్ట్ర నాయకులు మేకపాటి మాల్యాద్రి పాల్గొన్నారు అనంతరం జిల్లా అధ్యక్షులు ఉబ్బా అశోక్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు అంబేద్కర్ కృషి చిరస్మరణీయం, సమానత్వం కోసం, సమాజంలోని రుగ్మతలపై తన చివరి శ్వాస వరకు అంబేద్కర్ పోరాడారు, అంబేద్కర్ ఆలోచనలు సిద్ధాంతాలు దేశానికే మార్గదర్శకంగా నిలిచాయని బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చెన్నుపాటి అశోక్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నారపు రెడ్డి ప్రతాప్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు బొద్దు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి మద్దిరాల సాంబశివరావు, ఎల్. రాజు, రత్నం, ఫోటోగ్రాఫర్ సుబ్బయ్య, తదితరులు ఉన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)**

సాధారణ బదిలీలో భాగంగా ఒంగోలు మహిళ పోలీస్ స్టేషన్ కు నూతన డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వి వి రమణ కుమార్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పీకి జిల్లా ఎస్పీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళ, పిల్లలు సంబంధిత కేసుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శక్తి యాప్ పై మహిళలు, విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఇతర అంశాలపై నిర్వహించాల్సిన విధులు, బాధ్యతల పట్ల డిఎస్పీకి పలు సూచనలు తెలియజేశారు.



# అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 14)

అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరూ కొనసాగించాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం పొదిలి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రాహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఉన్నంత కాలం అంబేద్కర్‌ను భారత దేశ ప్రజలు మరచిపోరన్నారు. భవిష్యత్ తరాలకు ఏమి అవసరమో ఆయన గుర్తించి రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. ఆయన దార్శనికత రాబోయే తరాలకు ఆదర్శప్రాయమన్నారు. అనంతరం కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు పొందిన లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల, పట్టణ అద్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, శివాలయం ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు సయ్యద్ ఇమాంసా, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మాదాలవారిపాలెం సొసైటీ ఛైర్మన్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, ఉప్పలపాడు సొసైటీ అద్యక్షులు ఉలవా గోపి, జ్యోతి మల్లిఖార్జున, తానికొండ వెంకట్రావు, మీగడ ఈశ్వర్‌రెడ్డి, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఆర్.జి.యు.కే.టి ఐఐఐటి రావు అండ్ నాయుడు క్యాంపస్3లో అంబేద్కర్ జయంతి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని ఆర్.జి.యూ.కే.టి ఐఐఐటి రావు అండ్ నాయుడు క్యాంపస్ 3లో ఎంతో ఉత్సాహంగా భక్తితో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతదేశ అగ్రగామి సామాజిక సంస్కర్త భారత రాజ్యాంగ నిర్మాత సమానత్వం, విద్య కోసం అవిశ్రాంతంగా పోరాడిన డాక్టర్ అంబేద్కర్ వారసత్వాన్ని గౌరవించారు. ఈ వేడుకకు డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ పటేల్ సర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్. చంద్ర శేఖర్, డీన్ అకడిమిక్స్ ఎం. రూపస్ కుమార్ తమ యొక్క విలువయిన సందేశాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ సోషల్ వెల్ఫేర్ తుల్లిబిల్లి శ్రీకాంత్ ఎన్.మాధవిలత అసోసియేట్ డీన్ ఆఫ్ అకడెమిక్స్ ఎన్.కోటేశ్వరరావు, వివిధ విభాగాల అధ్యాపక సభ్యులు విద్యార్థుల నుండి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం డాక్టర్ అంబేద్కర్‌కు గౌరవప్రదమైన నివాళితో ప్రారంభమైంది. అనంతరం కేక్ కట్ వేడుక, స్వీట్లు పంపిణీ జరిగింది. ఇది ఈ సందర్భానికి ఆనందం, ఐక్యతను జోడించింది. విద్యార్థులు డాక్టర్ అంబేద్కర్ పట్ల తమ అభిమానాన్ని, నేటి ప్రపంచంలో ఆయన దృక్పథం యొక్క ఔచిత్యాన్ని వ్యక్తం చేస్తూ అంతర్దృష్టితో కూడిన, హృదయపూర్వక ప్రసంగాలు చేశారు. వారి మాటలు లోతైన గౌరవాన్ని, సమగ్రమైన, విద్యావంతులైన సమాజాన్ని నిర్మించడానికి బలమైన నిబద్ధతను ప్రతిబింబించాయి.

## అంబేద్కర్ ఆశయాలు వివరించిన సీఐ సుబ్బారావు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 14)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు పురస్కరించుకొని మార్కాపురం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి .సుబ్బారావు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సమాజంలోనీ ప్రజలకు తెలియజేస్తూ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేడు సమాజానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో వివరించారు. సమాజం పట్ల ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరించడం ద్వారా విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించవచ్చని ప్రజలకు తెలిపారు. అనంతరం పట్టణంలోని పేదవారికి అల్పాహారాన్ని అందించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐలు ఎం సైదు బాబు, డాక్టర్ ఎం రాజమోహన్‌రావు పాల్గొన్నారు.

## బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 14)

బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా బీటీఏ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు అధికారులు ఉపాధ్యాయులు పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, ఆధునిక భారత పితామహుడు, జ్ఞాన జ్యోతి, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలను పలువురు వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిటిఏ మండల అధ్యక్షులు పున్నెపల్లి శ్రీనివాసులు, ఉలవపాడు మండల విద్యాశాఖ అధికారి పివి రమణయ్య , కావలి విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య, కందుకూరు మాజీ డిప్యూటీ డిఇఓ ప్రసాద్ చాకిచెర్ల పెదపట్టపాలెం గజిటెడ్ హెచ్ఎం సలీం భాష, ఉలవపాడు బి టి ఏ మండల నాయకులు వి కోటేశ్వరరావు, పాలేటి సుబ్బారావు, గోపి కృష్ణ జిల్లా నాయకులు సుదర్శన్ ప్రభాకర్ రావు వై శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ఆర్ రాజశేఖర్ వి భాస్కరరాజా బి కోటేశ్వరరావు పాల్గొనగా కార్యక్రమాన్ని బీటీఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడికొండ భాస్కర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచారు.

## అంబేద్కర్ అందించిన అతి పెద్ద ఆస్తి భారత రాజ్యాంగం

### అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి

### ఏడాది లోపు అద్దంకిలో లైబ్రరీ ఏర్పాటుకు హామీ ఇచ్చిన మంత్రి గొట్టిపాటి

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 14)

భారతీయులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన అతిపెద్ద ఆస్తి రాజ్యాంగమే అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సోమవారం నాడు అద్దంకిలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. నియోజకవర్గంలోని నంబూరువారిపాలెంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమాజంలో ఉన్న అసమానతలను తొలగించే శక్తి కేవలం ఒక్క చదువుకు మాత్రమే ఉందని అన్నారు. దీనిని గుర్తించిన డా. బీఆర్ అంబేద్కర్ లండన్ యూనివర్సిటీల్లో పెద్ద చదువులు చదివి దేశం గర్వించే స్థాయికి ఎదిగారని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు చేసిన అంబేద్కర్ ఎంతో కృషి చేశారని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి కారణంగానే భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా నిలిచిందని పేర్కొన్నారు. అంబేద్కర్ చదువుకు పెద్దపీట వేసినట్లు తెలిపిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వచ్చే ఏడాది కల్లా అద్దంకి నియోజకవర్గంలో అంబేద్కర్ పేరిట లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం నేడు ఎన్నో దేశాల వారికి మార్గదర్శిగా ఉందని మంత్రి గొట్టిపాటి వివరించారు. దేశం గర్వించదగ్గ నాయకుల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకరిని మంత్రి గొట్టిపాటి తెలిపారు. జాతీయ నాయకుడైన డా. బీఆర్ అంబేద్కర్ ను ఏ కులానికో, మతానికో ఆపాదించడం సరికాదని అన్నారు. ఆయన అనుసరించిన మార్గాన్ని ప్రతీ ఒక్కరూ అనుసరించి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.






## అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలు పరిశీలన





(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, ఏప్రిల్ 14)

అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలును పరిశీలిస్తున్నట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ) వినుకొండ బోయపాటి రవిబాబు అన్నారు. మండలంలోని తిమ్మాపురం, గాంధీనగర్, సాయినగర్ గ్రామాలలో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న వరి, మిరప, అపరాల పంటలను ఏడిఏ పరిశీలించారు. వరి పంట కోత దశలో వడగండ్ల వర్షం పడటం వలన గింజలు రాలిపోవడం జరిగిందని, తద్వారా దిగుబడులు తగ్గుతాయని ఏడిఏ ముందు రైతులు వాపోయారు. ప్రాథమిక పంట నష్టం వివరాల నివేదికను ఉన్నతాధికారులుకు పంపుతున్నట్లు ఆయన తెలిపారు. అధిక వర్షాలు వలన పొలాల్లో పంటలు దెబ్బతినకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు ఆయన వివరించారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు ఇస్తూ వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ క్షేత్ర సందర్శనలో ఏఈవో యల్.ఏలీషా, రైతు సేవా కేంద్రం సిబ్బంది సునీత కుమారి, పి.అశోక్, నర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సిద్ధార్థ విద్యార్థుల హవా










(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 14)

ఇంటర్ ఫలితాల్లో మార్కాపురంలోని సిద్ధార్థ కాలేజి విద్యార్థులు విజయకేతనం ఎగుర వేశారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో జి.పూజిత 464, మార్కులు, వెంకట నాగ జ్యోతి 464 మార్కులు సాధించారు.ఈ. రజిత 462 మార్కులు సాధించారు. బైపీసి విభాగం లో వి. స్వాతి 430 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసి విభాగంలో ఎస్కే తస్లీమా 988 మార్కులు సాధించారు. మార్కాపురం పఠనం ఫస్ట్ వచ్చింది. వి.భారతి 986 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో ఎం.గాయత్రి 978 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో డీ. ఆంజనేయులు 906 మార్కులు సాధించారు. సీనియర్, జూనియర్ ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ గోలమారి వెంకట నారాయణ రెడ్డి, సెక్రటరీ కరస్పాడెంట్ గొలమారీ శ్రీనివాస రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

### అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదానం చేసిన స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ బాబు





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 14)**
డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని కనిగిరి స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ బాబు రక్తదానం చేశారు స్థానిక వైద్యశాలలో మహిళకు ఆపరేషన్ కోసం రక్తం అవసరమని ఆమెకు ఎవరూలేని నిస్సహాయ స్థితిలో ఉంటే చుట్టుప్రక్కల ఉండేవారి సహకారంతో వైద్యశాలకు తీసుకువచ్చారని సుధీర్ బాబు దృష్టికి రావడంతో నేరుగా వెళ్లి రక్త దానం చేశారు, ఆమెకు పండ్లు పౌష్టికాహారం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదానం చేయడం నిజంగా ఆనందకరంగా ఉందని బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఇ విధంగా నిర్వహించకోవడం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచన విధానాలను కొనసాగించాలని కోరారు

### సమాజంలో ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహారించాలి – ఎస్ఐ నరసింహారావు

**(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 14)**



కంభం పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు నిర్వహించిన సోషల్ వెల్ఫేర్ అధికారులు. ఈ వేడుకలో కంభం ఎస్సై నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సమాజంలోనీ ప్రజలు ఏవిధంగా అర్థం చేసుకోవాలి ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలియజేస్తూ, రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి హక్కులు నేడు సమాజానికి ఏ విధంగా



ఉపయోగపడుతున్నాయో తెలియజేస్తూ, సమాజం పట్ల ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరించడం ద్వారా విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించవచ్చని అంబేద్కర్ ఆశయం కూడా అదేనని తెలియజేశారు. కార్యక్రమంలో కంభం ఎస్ఐ నరసింహారావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఏప్రిల్ 14)**
ఎస్సీ, ఎస్టీ , బీసీ మైనార్టీల మహిళలందరికీ సమాన అభివృద్ధి కల్పించి వెనుకబడిన వారిని అభివృద్ధి చెందే దిశగా రాజ్యాంగంలో చేయడమే బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఎర్రగొండపాలెం అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు వేశపోగు ప్రసాద్ అన్నారు. పెద్దారవీడు మండల ఎస్సీ పాలెం వాటర్ ట్యాంక్ వద్ద ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు వేశపోగు ప్రసాద్ రిటైర్డ్ ఏసిటీవో ఎర్రగొండపాలెం నియోజకవర్గ అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఆంధ్ర ప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం గౌరవాధ్యక్షులు వేశపోగు ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ మహిళలందరికీ సమాన హక్కులు కల్పించి వెనుకబడిన వారిని అభివృద్ధి చెందే దిశగా రాజ్యాంగ రూపకల్పన చేయడమే కాక ప్రాథమిక హక్కులను వరంగా ఇచ్చి వాటిని రక్షించుకొనుటకు రాజ్యాంగంలో రూపకల్పన చేసిన గొప్ప మహానుభావుడని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ .తన విద్యా మేధస్సు బడుగు బలహీన వర్గాలకే కాక యావత్ భారతదేశానికి ఒక మార్గదర్శిగా అవతరించాడని వక్తలు కొనియాడారు వేశపోగు పురుషోత్తం ఇంజనీరింగ్ అసిస్టెంట్ మాట్లాడుతూ చదువు అనేది ప్రతి విద్యార్థి ప్రతి పేద కుటుంబాన్ని ఒక గౌరవ స్థానం లో నిలబెట్టాలంటే చదివే అన్న విషయాన్ని పేదలమైన మన కుటుంబాలలో ప్రతి ఒక్కరిని చక్కగా చదివించాలని చదువుకున్న ఫలాలు అందుకున్న ప్రతి ఉద్యోగి మరికొందరికి తోడ్పాటు అందించాలని తెలియజేశారు మార్కాపురం మండల వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ వేశపోగు నాగయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమానత్వం కోసం పాటుపడాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే చదువు చాలా విలువైనదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అందించిన రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్న ప్రతి ఉద్యోగి మంచి మనసుతో ఆలోచించి రాబోయే రోజులలో జనరల్ కేటగిరీలో మన కుటుంబాల నుండి ఇప్పటి విద్యార్థులు చక్కగా చదివి ఉద్యోగాలు సంపాదించుకునేందుకు ప్రతి ఉద్యోగి మరో విద్యార్థికి అన్ని విధాల సహకారాలు అందించి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేశపోగు పెద్దన్న డీలర్ దుగ్గెం దినేష్ వేశపోగు శ్యాము వేశపోగు నాగయ్య వేశపోగు నాగార్జున వేశపోగు బెన్నీ వేశపోగు కమలహాసన్ వేశపోగు చిన్న జాషువా పెద్దారవీడు కాలనీవాసులు యువకులు పాల్గొన్నారు.

# కఠోర కృషితో బంగారు భవితకు బాటలు వేసుకోవాలి
## కనిగిరి డిఎస్పీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 14)**
సోమవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో బైపీసీ విభాగంలో 989/1000 మార్క్స్ సాధించిన కనిగిరి చెందిన షేక్ నజ్మ ను మంగళవారం కనిగిరి డిఎస్పీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ప్రత్యేకంగా అభినందించి ప్రోత్సాహక నగదు అందచేసారు. ఇదే పట్టుదల, కృషితో ఎంచుకున్న లక్ష్యాన్ని ఛేదించాలని ఆకాక్షించారు. దృఢ సంకల్పం, సరైన ప్రణాళిక, సమయ పాలన మరియు కఠోర కృషితో చదవడం ద్వారా విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోయించగలరని, చదువుకునే రోజుల్లోనే సరైన ప్రణాళికను నిర్దేశించుకొని ఉన్నత విద్యతో బంగారు భవితకు బాటలు వేసుకోవాలని సూచించారు.
షేక్ మహమ్మద్ తోపుడు బండిలో పండ్ల వ్యాపారం చేసుకుంటూ కూతురిని కష్టపడి చదివించడం హర్షణీయమని డిస్పీ అభినందించారు. అలాగే ఆ అమ్మాయిని రాయించి ఉన్నత చదువులు చదివించాలని ఆయన సూచించారు. తల్లితండ్రులు పిల్లలని ప్రోత్సహించి చదువు, ఉద్యోగం వైపు నడపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కనిగిరి సిఐ ఖాజావళి, ఎస్ఐ శ్రీ రామ్ పాల్గొన్నారు.

---

# అంబేద్కర్‌కు నివాళులర్పించిన మైనార్టీ నాయకులు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 14)**
సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉలవపాడు గ్రామానికి చెందిన మైనారిటీ నాయకులు సయ్యద్ ఫజులు, డాక్టర్ మొహమ్మద్ కరీం, దస్తగిరి, మిలిటరీ షాజహాన్, ఎల్ఐసి సుల్తాన్ భాష, సలీం భాష తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. దళిత బిసి మైనారిటీల హక్కుల పరిరక్షణ కోసం రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు.

# వైభవంగా రఘునాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం
### జనసంద్రంతో నిండిన చదలవాడ
### గరుడపక్షి రాకతో పులకించిన భక్తులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)**
ప్రకాశం జిల్లాలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన చదలవాడ రఘునాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా చైత్ర శుద్ధ దశమి నుంచి 16 రోజుల పాటు ఈ దేవాలయంలో కళ్యాణ మహోత్సవాలను వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ. స్వామివారి కళ్యాణం రోజున స్వామివారికి తలంబ్రాలు పోసే సమయంలో ఒక గరుడపక్షి వచ్చి ఆలయంపై మూడు ప్రదిక్షణలు చేసి వెళుతుండటం ఇక్కడి ప్రాంత విశిష్టత. సోమవారం కూడా గరుడ పక్షి వచ్చి భక్తులకు కనువిందు చేసింది. గరుడపక్షి రాకతో భక్తులు భక్తితో మైమరచిపోయారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. జిల్లాలోని



నాగులుప్పలపాడు మండలం చదలవాడ గ్రామంలో అగస్త్య మహాముని ప్రతిష్టించిన ఈ దేవాలయానికి ఎంతో చారిత్రాత్మక ప్రాధాన్యత ఉందని భక్తులు చెబుతుంటారు. సీతాదేవిని రావణాసురుడు అపహరించిన సమయంలో ఆమెను వెతుక్కుంటూ శ్రీరాముడు ఈ ప్రాంతానికి వచ్చాడని, ఇక్కడ తనకు సహాయ, సహకారాలు అందించిన వానర సైన్యాన్ని నాలుగు భాగాలుగా విభజించి నాలుగు దిక్కులకు పంపారని, అందువల్లే ఈ గ్రామానికి చాతుర్వాటిక అనే పేరు వచ్చిందని స్థలపురాణం. కళ్యాణ మహోత్సవం అనంతరం సాయంత్ర రథోత్సవం నిర్వహించారు.





# శ్రీదేవీ, భూదేవి సమేత తిరుమల నాథ స్వామివారికి వెండి పదుకులు అందజేత



**(షణ్ముఖ వెలుగు, సీఎస్‌పురం, ఏప్రిల్ 14)**
మండలంలోని అయ్యాలూరివారి పల్లి గ్రామం పంచాయితీ పరిధిలోని దివ్య క్షేత్రం శ్రీ శ్రీదేవీ భూదేవి సమేత తిరుమల నాథ స్వామివారి ఆలయనికి విశ్వ వసు నామ సంవత్సరం సందర్భంగా అయ్యాలూరి వారి గ్రామం వాస్తవ్యులు ముత్యాల వెంకటకొండ రెడ్డి ధర్మ పత్ని రామసుబ్బమ్మ తనయుడు భాస్కర్ రెడ్డి ధర్మ పత్నీ భాగ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు రెడ్డి ధర్మ పత్ని అరుణ సాహ కుటుంబ పరివాసమేతంఘ శ్రీ శ్రీదేవీ భూదేవీ ఇరువరికి వెండి పదుకులు, అస్తలు (చై)ఈ శుభ ముర్తం సందర్భంగా స్వామి వారి సేవకుడు రామమూర్తి స్వామికి అందచేశారు. ఈ సందర్భంలో గంగిరెడ్డి రామచంద్రరెడ్డి, రమణ రెడ్డి ధర్మ పత్నీ లక్ష్మీదేవి, గనుగుపెంట నారాయణరెడ్డి, రోసిరెడ్డి, ఆవుల వెంకటనారాయణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### గద్దలగుంట అంబేద్కర్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)**
నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గద్దలగుంట అంబేద్కర్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో గద్దలగుంట మూడు బొమ్మల సెంటర్లో ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి నుండి సంబరాలు చేశారు. కేక్ కటింగ్ నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గద్దలగుంట అంబేద్కర్ యూత్ ఫోర్స్ తదితరులు పాల్గొన్నారు.

### కలియుగ దైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ దంపతులు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 14)**
కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని మంగళవారం తెల్లవారుజామున బ్రేక్ దర్శనంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇతర కుటుంబ సభ్యులు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని ఆయన ఆశీర్వచనాలు అందుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# మదర్ థెరిస్సా విగ్రహం వద్ద అంబేద్కర్ జయంతి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)**
భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని దళిత హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో నగరంలోని కల్టివేట్ వద్ద గల మదర్ థెరిస్సా విగ్రహం వద్ద సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోరాట సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు పేముల యోహాను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యంగా దళిత హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు చప్పుడి రవిశంకర్ పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చు ప్రభుత్వం ఉన్నతాధికారులు ఉచిత విద్య వచ్చిన వైద్యం అందించే ప్రజలకు ఉపయోగపడాలన్నారు. ప్రజలందరి కోసం అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి అందులో మహిళలకు కూడా ఓటు హక్కును కల్పించిన వ్యక్తి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే జిలాని, కె.యేసుదాసు, పల భద్ర నరసయ్య, స్వర్ణ ధనరాజ్, కేవీ కృష్ణ రావు, సీహెచ్ సంపత్, చప్పిడి రాంబాబు మహిళలు పాల్గొన్నారు.



# ప్రస్తుతం అక్రమ మైనింగ్ చేస్తున్న వారే అక్రమ మైనింగ్ జరిగిందంటూ కేసులు పెడుతున్నారు

## తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 14)
వైసీపీ జిల్లా కార్యాలయంలో తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దెల గురుమూర్తి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదు అనే దానికి ప్రత్యక్ష నిదర్శనం ఈరోజు కాకాని గోవర్ధన్ రెడ్డిని అక్రమ కేసులతో వేధించడమేనన్నారు. జిల్లాలో ఏ నియోజకవర్గంలో ఎవరి కి కష్టం వచ్చినా అండగా నిలబడతాడనే కారణంతోనే గోవర్ధన్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించడం జరిగింది. ఎక్కడ ఏ అన్యాయం జరిగినా వైసీపీ తరపున బలంగా నిలబడతాడని ఉద్దేశంతోనే ఈరోజు ఆయన గొంతు నొక్కి ప్రయత్నం చేస్తున్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో భాగంగానే కాకాని గోవర్ధన్ రెడ్డి పై అక్రమ కేసులు అన్నారు. ఈ జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున బలమైన గొంతుకు వినిపిస్తున్న కాకాని గోవర్ధన్ రెడ్డి లాంటి వారిని అనగదొక్కడం ద్వారా వైసీపీ బలహీనపరచాలని ప్రయత్నం చేస్తున్నారు. గోవర్ధన్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులలో బలం లేదు కాబట్టి ఆయనకు ఎక్కడ బెయిల్ వస్తుందనే అనుమానంతో ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసులతో సహా బెయిల్ రాకుండా చేయడానికి అవసరమైన అన్ని అస్త్రాలను ప్రయోగిస్తున్నారు. కోర్టులపై మాకు బలమైన విశ్వాసముంది. కూటమి నాయకులు ఎన్ని కుట్రలు చేసినా అవి కోర్టులో నిలబడవని మేము నమ్ముతున్నామన్నారు. నెల్లూరు జిల్లా ,తిరుపతి జిల్లాల పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ మైనింగ్, గ్రావెల్ తరలింపు వంటివి కూటమి నాయకులు చేస్తూ నిందలు మాత్రం వైసీపీ నాయకులపై వేస్తున్నారు. నిన్నటికి నిన్న అక్రమ మైనింగ్ జరిగే ప్రదేశాలు పరిశీలనకు మా శాసనమండలి సభ్యులు మేరకు మురళీధర్ బయలుదేరితే ఆయనను హౌస్ అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. నిజమైన మైన్ ఓనర్లు కూడా బయటి దేశాలకు సరఫరా చేసే అవకాశం లేకుండా చేసి మైన్ ఓనర్లను భయపెట్టి వారు మైనింగ్ చేసిన మెటీరియల్ కూడా తమకే అమ్మాలని లేదంటే మైనింగ్ పర్మిషన్ రద్దు చేస్తామని బెదిరింపులు దిగుతున్నారు. ఈ విధంగా చేయడం వలన మైనింగ్ ఆక్టివిటీస్ అన్ని ఆగిపోయి ఆ పరిశ్రమపై ఆధారపడిన కుటుంబాలు జీవనాధారం కోల్పోయాయన్నారు. మైనింగ్ ద్వారా కేంద్ర




ప్రభుత్వానికి రావలసిన ఫారన్ రెవెన్యూ ఆగిపోవడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన ఆదాయం కూడా పూర్తిగా పడిపోయిందన్నారు. మైనింగ్ పై ఆధారపడి చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకున్న యజమానులు కనీసం వాటి విద్యుత్ చార్జీలు కూడా కట్టలేక ఇబ్బంది పడుతున్నారు. మైనింగ్ పై ఆధారపడిన లారీ ఓనర్లు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఈ విధంగా అన్ని రకాలుగా ఇబ్బంది పెడుతూ ఆయా సమస్యలపై గొంతు ఎత్తిన వైసీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు రాబోయే రోజుల్లో ప్రజలు కచ్చితంగా కోటను ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు. అక్రమ కేసులకు, అక్రమ నిర్బంధాలకు భయపడి వైఎస్ఆర్సిపి నాయకులు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. ఎక్కడ అన్యాయాలు అక్రమాలు జరిగిన పార్టీ నాయకులంతా ఏకమై ఉద్యమిస్తాం. అక్రమ మైనింగ్ విషయం కేంద్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. శాసన మండలి సభ్యులు మేరుగ మురళీధర్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కం లౌకికవాదం అనే భావంతో సువిశాల భారతదేశానికి తాను డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా ఉండి గొప్ప రాజ్యాంగాన్ని రచించారు. అటువంటి గొప్ప రాజ్యాంగానికి తూట్లు పడుతూ రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో కక్షపూరితమైన రాజకీయ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. దీనిని మేమందరం ఖండిస్తున్నామన్నారు. ఎప్పుడో అక్రమ మైనింగ్ జరిగిందని చెబుతూ మా జిల్లా అధ్యక్షులైన కాకాని గోవింద్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయిస్తున్న కూటమి నాయకులు వారు అధికారం చేపట్టిన నాటినుండి జిల్లాలో పెట్రేగిపోతున్న మైనింగ్ మాఫియా ఎవరికి కనసన్నలో జరుగుతుందో చూసి చూడనట్టు వదిలేస్తున్నారు. కాకాని గోవర్ధన్ రెడ్డికి ఎక్కడ బెయిల్ వస్తుందో అనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ బెయిల్ అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆనాడు ఎస్సీ , ఎస్టీలు ఎదుర్కొంటున్న సమానతను తొలగించడానికి రాజ్యాంగం ప్రసాదించినటువంటి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని రాజకీయ స్వార్థం కోసం వాడుకోవడం శోచనీయమన్నారు. కాకాని గోవర్ధన్ రెడ్డికి మెయిల్ వస్తే వారు తిరిగి రెట్టింపు ఉత్సాహంతో జిల్లాలో పార్టీని పరుగులు పెట్టించి కూటమి ప్రభుత్వ అన్యాయాలు పోరాడుతాడని ఆయన వేధిస్తున్నారు. ఈ మధ్యకాలంలో నా దృష్టికి వచ్చిన చెన్నూరు దగ్గరలోని శ్రీనివాస మైనింగ్ కంపెనీ పరిధిలో విపరీతంగా అక్రమ మైనింగ్ జరుగుతుందని దానిని లెజిస్ట్రేటర్ గా కౌన్సిల్ మెంబర్గా నాకున్న అధికార పరిధిలో పరిశీలించి అవసరమైతే శాసనమండలిలో దాని గురించి సమస్య లేవనెత్తుదామని నేను పరిశీలనకు బయలుదేరితే హౌస్ అరెస్ట్ చేసే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ విషయంలో పోలీసులు ప్రవర్తించిన అత్యుత్సాహం చూస్తే ఆశ్చర్యం వేస్తుందన్నారు. అప్పటికి డిఎస్పీని అనుమతి కోరాం, వారు ఎక్కువ మంది లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం వస్తుందని చెప్పడంతో ప్రజా ప్రతినిధులు మాత్రమే వెళ్తామని కూడా చెప్పాము. అయినా కూడా చిన్న అవకాశం కూడా ఇవ్వలేదు. ఎందుకంత నిగూఢమైన, దౌర్జన్యవంతమైన వాతావరణం సృష్టిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో ఈరోజు మీరు చేసే చర్యలు రెట్టింపుగా నీకు తిరిగి వస్తాయని గుర్తుపెట్టుకోమని చెప్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ, నెల్లూరు సిటీ సమన్వయకర్త పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , నెల్లూరు రూరల్ సమన్వయకర్త మన విజయ్ కుమార్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 14)
నెల్లూరు వైసీపీ నగర నియోజకవర్గ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని.. అంబేద్కర్ చిత్రపటానికి తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తితో కలిసి.. వైసీపీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్బంగా బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ మాట్లాడుతూ.. డ్రాఫ్ట్ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి ఎంతో దృఢమైన రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. రాజ్యాంగ ఫలాలు ప్రజలందరికీ అందాలంటే..సరైన రాజకీయ వ్యవస్థ.. పనిచేయాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రభుత్వం రెడ్ బుక్ పరిపాలన అమలు చేస్తూ.. రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తుందని దుయ్యబట్టారు. వైసీపీ నాయకులు కార్యకర్తలే టార్గెట్‌గా టిడిపి నేతలు రెచ్చిపోతున్నారని.. వారి అరాచకం ఎంతో కాలం సాగదని హెచ్చరించారు. చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరులో కూటమి ప్రభుత్వం కొంతమంది ప్రజలకు, ఉద్యోగులకు ఎలాంటి పని చేయకూడదని ఆదేశాలు ఇస్తూ విభజించి పాలించు.. సూత్రాన్ని అమలు చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉలవపాడు అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 14)
మండల కేంద్రమైన ఉలవపాడు అంబేద్కర్ నగర్ నందు సోమవారం అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెయిన్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం చేసి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు.





అనంతరం అందరికీ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు, బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం 4 గంటల సమయంలో మండలంలోని వందలాది మంది దళిత సోదరులు, సోదరీమణులతో కలిసి బహిరంగ ర్యాలీ నిర్వహించారు. రాత్రి 9 గంటల సమయంలో ఆడిటోరియం నందు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దళిత ప్రముఖులచే అంబేద్కర్ దళితులకు ఇచ్చిన ప్రత్యేక హక్కుల గురించి సమావేశం, పిల్లలు, యూత్ వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు, దళిత సోదరులు, సోదరీమణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాణ్యమైన సీడ్,ఫీడ్ ఇవ్వాలి

# రొయ్య రైతులకు ప్రభుత్వం అన్ని విధాల సహకరించాలి

### రొయ్య రైతులకు విద్యుత్తును సబ్సిడీపై రూ. 1.50 కి ఇవ్వాలి

### ఉమ్మడి ప్రకాశం జిల్లా రొయ్య రైతుల సంక్షేమ సంఘం సమావేశంలో నాయకుల డిమాండ్

### ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)



జిల్లాలోని రొయ్య సాగు చేసే రైతులకు నాణ్యమైన సీడ్‌తో పాటుగా ఫీడ్ కూడా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లాలోని రొయ్య రైతులు ప్రభుత్వాన్ని కోరారు. ఒంగోలులోని బృందావనం ఫంక్షన్ హాల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా రొయ్య రైతు సంక్షేమ సంఘం జిల్లా సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రొయ్య రైతు నాయకులు మార్నేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1995 నుండి జిల్లాలో రైతులు రొయ్యల సాగు చేస్తున్నారన్నారు. అయితే ఏ కొద్ది మందికి తప్పిస్తే ఎక్కువ భాగం రైతులు నష్టపోయి ఆస్తులు అమ్ముకున్న వారే అన్నారు. ప్రభుత్వం రొయ్యల సాగును అభివృద్ధి చేయాలని ఒకవైపు పిలుపునిస్తున్న అందుకు తగిన వనరులు సమర్పించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట దఫాలో ఇచ్చిన సీడ్, ఫీజులు రెండవ దఫాలో తగిన నాణ్యతతో ఇవ్వటం లేదని ఆరోపించారు. ఈదర యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ రొయ్యల సాగు రైతులకు సబ్సిడీపై కరెంటు రూ. 1.50 కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. చిన్న రైతులు విద్యుత్ ప్యానెల్ బోర్డులు ఏర్పాటు చేసుకోవడం చాలా ఖర్చుతో కూడిన పని అన్నారు. అలాగే ఆక్వా సాగులో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఫిషరీస్ ఏడి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో రొయ్యల సాగు పట్ల ప్రభుత్వం అనుకూల వైఖరి అవలంబిస్తుందన్నారు. రొయ్యల సాగులో మెళుకువలను పెద్ద రైతు అవలంబించాలన్నారు. అప్పుడే అధిక ఉత్పత్తితో పాటు, మంచి రేటు కూడా వస్తుందని పేర్కొన్నారు. రైతు కిలారి హరిబాబు మాట్లాడుతూ రొయ్య ధరలు ముందస్తుగానే రైతులకు ప్రభుత్వం తెలపడం వల్ల రైతులు నష్టాల భారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటారని పేర్కొన్నారు. రైతు ఏడుగుండ్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ రొయ్యల సాగు రైతులకు అన్ని విధాల సహకరించాలని కోరారు. కార్యక్రమానికి జిల్లాలో 9 మండలాల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక :** ఉమ్మడి ప్రకాశం జిల్లా రొయ్య రైతుల సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా మార్నింగ్ వెంకటేశ్వర్లు, అధ్యక్షులుగా ఈదర యశ్వంత్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కిలారి హరిబాబు, కోశాధికారిగా ఏడుగుండ్ల కృష్ణమూర్తి ఎన్నికయ్యారు.

## ఘనంగా భారతరత్న డాక్టర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల , ఏప్రిల్ 14)



డాబిఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం భారతదేశానికి ఒక గొప్ప వరం అని కొప్పునూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు యరసాని జక్రయ్య అన్నారు. ఎందుకంటే అంబేద్కర్ పుట్టబట్టే ఆ రోజు భారత రాజ్యాంగం రచించారన్నారు. ఈ భారత రాజ్యాంగం పట్ల ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు బానిసత్వం నుండి విడిపించాడన్నారు. భారత సమాజంలో అంటరానితనం కుల నిర్మూలన కోసం అసమానతలు రూపుమాపడానికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా ఆర్థిక వేతగా సంఘ సంస్కర్తగా రాజకీయ నాయకుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని ఆయనను యువత స్ఫూర్తిగా తీసుకొని ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఆయన పుట్టినరోజు వేడుకలు పర్వదినాన్ని ఈరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పునూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు యరసాని జక్రయ్య, ఉపాధ్యక్షులు కె మరియదాసు, రాములు, ఆనందరావు, లేయి కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన డాక్టర్ సరోజ



(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 14)
బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి అంబేద్కర్ ఆశయాలు అనుసరణీయమని హజరత్ గూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఆకవీటి సరోజ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం మండలంలోని చింతలపాలెం రావిపాడు కాలనీలో నిరుపేద మహిళలకు ఆమె చీరలను పంపిణీ చేశారు. బాబా సాహెబ్ సమ సమాజ సిద్ధాంతాలకు స్ఫూర్తిగా ఆయన జయంతిని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సరోజ తెలిపారు.

## పేదింటి “సరస్వతికి” కంభం లయన్స్ క్లబ్ బాసట





(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 14)
పేదరికాన్ని లెక్కచేయక, కష్టం నుంచి వచ్చిన కసితో, పట్టుదలను విడువక, అంకితభావంతో కృషి చేస్తే, సాధించనిదంటూ ఏమి ఉండదని నిరూపించిన, ఆర్ట్స్ గ్రూపు నందు, ఇంటర్మీడియట్లో, స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన, తమ్మినేని చాతుర్యకు, కంభం లయన్స్ క్లబ్ బాసటగా నిలిచింది. సోమవారం సాయంత్రం బేస్తవారిపేటలోని ఆమె నివాసగృహంలో, చాతుర్య తండ్రి లక్ష్మీరెడ్డి, ఆమె జేజి నాయన, చిన్న గురవారెడ్డి, నానమ్మ సుబ్బమ్మలను, అలాగే ఎకనామిక్స్ నందు నూటికి 99 మార్కులు సాధించేందుకు తోడ్పాటు అందించిన ఆమె లెక్చరర్, బొగ్గు శివలక్ష్మిని, కంభం లయన్స్ క్లబ్, దుశ్శాలువులతో సత్కరించడమే గాక, ఫస్ట్ ర్యాంక్స్ సాధించిన చాతుర్యకు, సీనియర్ లయన్ మొగల్ చిన్న హుస్సేన్ బేగ్, పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించగా, వారి కుమారుడు లయన్ మహబూబ్ బేగ్ అందజేశారు. ఈ సందర్భంగా చాతుర్యను లయన్స్ క్లబ్ సభ్యులు అభినందిస్తూ, ఆమె లక్ష్యాన్ని చేరుకునేంత వరకు, తమ క్లబ్ బాసటగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఇదే స్ఫూర్తితో, కంభం పట్టణానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, గంజి హస్వంత్ రెడ్డి, మానసల ఆర్థిక సహకారంతో, వారి తల్లిదండ్రులు గంజి అశోక్ రెడ్డి, మహాలక్ష్మమ్మలు, ఐదువేల రూపాయల నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్, అధ్యక్షులు డాక్టర్ బైసాని వెంకట రామకృష్ణ, కార్యదర్శి పేర్లి గుండయ్య, కోశాధికారి సిరిగిరి వెంకటరావు, గూటూరు సత్య రామారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వై సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి

**ఏపీలో అంబేద్కర్‌ను కించపరిచేలా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు**
**తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి**





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 14)**

నెల్లూరు నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంపీ నేతృత్వంలో ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయుడు అంబేద్కర్ నేతృత్వంలో రూపుదిద్దుకున్న రాజ్యంగం పటిష్టంగా వుండడం వల్ల దేశ వ్యాప్తంగా ప్రజాస్వామ్యం పరిడవిల్లుతోందన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, ఆయన్ను అవమానించేలా రెడ్‌బుక్ రాజ్యాంగం ప్రకారం పరిపాలన సాగుతోందని గురుమూర్తి విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అశాంతి, అవినీతి రాజ్యమేలుతున్నాయని ఆయన విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని అవమానించేలా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ రోజు ఊళ్లకు ఊళ్లు ఖాళీ అయిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీకి ఓటు వేస్తేనే ఊళ్లలో ఉండాలని , లేదంటే అన్నీ విడిచిపెట్టి వెళ్లిపోవాలని దాడులకు పాల్పడ్డారన్నారు. ఇలాంటి ఘటనలపై కూడా న్యాయస్థానాల్ని ఆశ్రయించినట్టు ఎంపీ గురుమూర్తి తెలిపారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఫిర్యాదు చేశామన్నారు. అయితే వాటిని కూడా తప్పుదారి పట్టించేలా రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు నివేదికలు ఇస్తోందని విమర్శించారు. బీఆర్ అంబేద్కర్ కలలు గన్న సమాజాన్ని ఏర్పాటు చేసుకోడానికి వైఎస్సార్‌సీపీ తరపున సర్వశక్తులు ఒడ్డి పోరాడుతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు చంద్రశేఖరరెడ్డి, మేరుగ మురళీ, వైసీపీ నాయకుడు ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 14)**

మండలంలోని మన్నేటికోట గ్రామంలో పులివర్తి లక్ష్మీసువర్చల ఇటీవల మరణించారు. మన్నేటికోట గ్రామంలో లక్ష్మీ సువర్చల ఇంటి వద్ద జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**కార్పొరేషన్ నిధులతో 3 చెత్త సేకరణ టాక్టర్లు**
**పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి**






**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 14)**

రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. వలేటివారిపాలెం మండలం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉదయం వలేటివారిపాలెం, పోకూరు శాఖవరం పంచాయతీలకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులు 18.60 లక్షలతో కొనుగోలు చేసిన 3 చెత్త సేకరణ ట్రాక్టర్లను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పంచాయతీ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు.

పంచాయతీల అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలు వేగవంతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. చెత్త సేకరణకు సంబంధించి గతంలో ప్రతి ఇంటి నుంచి డబ్బులు వసూలు చేసే వారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎవరి దగ్గర ఒక పైసా కూడా డబ్బులు తీసుకోకుండా ఉచితంగా చెత్త సేకరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజులలో పంచాయతీల అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తొలుత వలేటివారిపాలెం మండల ఎంపీడీవో కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేంద్ర దేవ్, ఎమ్మార్వో హమీద్ మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహాం , వలేటివారిపాలెం సర్పంచ్ సాదు శ్రీలత, పార్టీ నాయకులు పరిటాల భాస్కర్ వలేటి నరసింహం వలేటి శ్రీధర్ నాయుడు, కాకుమాని ఆంజనేయులు, కాకుమాని హర్ష, గుత్తా కొండయ్య, కొంకా రమేష్, ప్రగడ శ్రీనివాసులు నవులూరి రాజా రమేష్, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, సోమినేని తిరుమలరావు, నల్లమోతు రవీంద్ర, వడ్లమూడి వెంకట్రావు మరియు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు అధికారులు పాల్గొన్నారు.



# ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్

## జనసేన నాయకులు గునుకుల కిషోర్





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 14)**

అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ, దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన దేశానికి అందించిన విలువైన సేవలను స్మరిస్తూ జనసేన పార్టీ తరపున ఘన నివాళులర్పిస్తున్నామని జనసేన నాయకులు గునుకుల కిషోర్ తెలిపారు. డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జనసేన పార్టీ నెల్లూరు నాయకులు వీఆర్సీ సర్కిల్లో వారి విగ్రహానికి మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, అన్నిటికి మించి ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో చిరస్మరణీయులు అంబేద్కర్ అన్నారు. నీరు తాగడానికి, చదువుకోడానికి కూడా కుల వివక్షను ఎదుర్కొని బడుగు, బలహీన వర్గాల కోసం అహర్నిశలో పోరాడి కుల,వర్గ వివక్షల అపాలని ప్రయత్నించిన మహానుభావుడు అన్నారు. వెనుకబడిన వర్గాల వారికి అభివృద్ధికి రిజర్వేషన్లు అమల్లోకి తెచ్చిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తూ కులాల వారిగా వారి సంఖ్యను బట్టి వారికి అందాల్సిన ఫలాలు అందే విధంగా సంస్కరిస్తున్న పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గిరిజన తండాల్లో మౌలిక వస్తువులు రూపకల్పనకు కృషి చేస్తూ అంబేద్కర్ మహోన్నత ఆశయాలను ముందుకు తీసుకు ముందుకు నడిపిస్తున్న మరో సంఘసంస్కర్త పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రజలు తమహక్కుల కోసం పోరాడిన వచ్చు,నిర్వర్తించవలసిన విధుల ఆవశ్యకత ను కూడా గుర్తు చేసిన మహోన్నతమైన వ్యక్తుని వ్యక్తి అంబేద్కర్ వారి ఆశయాలను ముందుకు నడిపించేందుకు జనసేన పార్టీ తరపున పవన్ కళ్యాణ్ స్ఫూర్తి తో బాధ్యతగా నడుస్తామన్నారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు యువత నడుం బిగించాలి



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 14)**

నవభారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వజయంతి సందర్భంగా ఉలవపాడు మండలంలోని కరేడు గ్రామంలోని ఉప్పరపాలెంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు కెవిపిఎస్, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగాయి. ముందుగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం కెవిపిఎస్ మండల కన్వీనర్ గంజి ప్రసాద్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో సిఐటియు జిల్లా నాయకులు జీవిబి కుమార్ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్లు ను సమీక్ష చేస్తాం, మాకు కేంద్రంలో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తాం అని పేర్కొన్నారు. రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని తీసుకొస్తామని చెప్పారు. మనువాదం వస్తే తిరిగి కుల వ్యవస్థ బలపడుతుందని పేర్కొన్నారు. అంబేద్కర్ కుల నిర్మూలనకు కృషి చేశారని అన్నారు. మనువాదం తిరిగి అమల్లోకి వస్తే భారతదేశంలో కులచిచ్చు మతచిచ్చు పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కుల వివక్షకు, అస్పృశ్యతకు వ్యతిరేకంగా వ్యతిరేకంగా, రాజ్యాంగాన్ని పరీక్షించుకోవడం కోసం దళిత యువత నడుంబించాలని కోరారు. ఈ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో గంజి హరి కృష్ణ, జీ విష్ణు, సుదర్శి, మాల్యాద్రి, సుదర్శి వంశి, జి ప్రేమ్ కుమార్, కొట్టే బ్రహ్మయ్య, గంజి సుధాకర్, కొట్టే విక్రమ్, తదితరులు పాల్గొన్నారు



# ప్రపంచ మేధావి అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 14)**

బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కందుకూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు, టిడిపి నాయకులు తలతోటి మస్తాన్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అంబేద్కర్ అభిమానులు, యువత ఈ శిబిరంలో రక్త దానం చేశారు. మహనీయుల జయంతులకు ఇలా రక్తదానం చేయడం యువత సామాజిక బాధ్యతకు నిదర్శనం, గత మూడేళ్లుగా అంబేద్కర్ జయంతికి రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్న రిపోర్టర్ బొజ్జా చంద్ర మోహన్ అభినందనీయుడని అన్నారు. రిపోర్టర్ బొజ్జా చంద్ర మోహన్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ మీద అభిమానంతో యువకులు, విద్యార్థులు యేడాది కేడాదికి ఎక్కువ సంఖ్యలో రక్తదానం చేయడానికి వస్తున్న యువకులకు మరియు ఈరోజు రక్తదానం చేసిన వారికి , సహకరించిన ప్రతిఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఒంగోలు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారు రక్త సేకరణ చేసిన ఈ రక్తదాన శిబిరంలో సుమారు 65 మంది రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, కానిస్టేబుల్ శ్రీనివాసులు, పచ్చవ సర్పంచ్ కృష్ణ, గెంటినపల్లి ప్రసాద్, మల్లికార్జున, బాబి, బాలు, రాజా, అక్షయ్, అవినాష్, పాలేటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# మద్దిశెట్టి శ్రీనివాసులకు నివాళి

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 14)**

మాజీ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ తండ్రి మద్దిశెట్టి శ్రీనివాసులు 25వ వర్ధంతి సందర్భంగా లక్ష్మి నర్సాపురం గ్రామంలో వారి నివాసం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, బైరెడ్డి జయరాం రెడ్డి, పాలపర్తి వెంకటేశ్వర్లు, జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్,



జనసేన సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మాదాస్ రమేష్ ,డాక్టర్ గద్దె ఏడుకొండలు, నర్సింగ్ పోతులూరయ్య, మద్దిశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా, టిడిపి కూటమి దొందూ దొందే

## రాహు కేతువులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)**

వైకాపా, టిడిపి కూటమి దొందూ దొందే అని,రాష్ట్రానికి రాహు కేతువులు గా దాపురించాయి అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. ఒంగోలులో సోమవారం మీడియా సమావేశం లో మాట్లాడుతూ జగన్ అరచేతిలో వైకుంఠం చూపిస్తే చంద్రబాబు కైలాసం చూపిస్తున్నారని అన్నారు. రాష్ట్ర పరిస్థితి పెనం మీదనుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని అన్నారు. వైకాపా రాష్ట్రాన్ని అప్పుల,అరాచక,ఆటవిక,మద్య,జూద, డ్రగ్,గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా చేసిందన్నారు. కూటమి పాలన అంతకంటే అధ్వాన్నంగా తయారైంది.మండలానికి నాల్గు మద్యం షాపులు,నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీ తయారయింది. పాఠశాలల్లో కూడా డ్రగ్స్,గంజాయి ప్రవేశించాయి.

వైకాపా కంటే ఎక్కువ గా అప్పులు చేస్తోంది. ప్రజల పై రూ.15,485 కోట్ల అదనపు భారం విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో మోపిందన్నారు. నిరుద్యోగ భృతి ,తల్లికి వందనం,అన్నదాత సుఖీ భవ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆడబిడ్డ నిధి అమలు కాలేదు.

**వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకం.**

వక్ఫ్ బోర్డు ముస్లిం లకు సంబంధించిన బోర్డు.ఇందులో ముస్లిం లు కానివారిని నియమించడం అన్యాయం. వక్ఫ్ బోర్డుకు దానం చేయాలంటే 5 సంవత్సరాలు ఇస్లాం ఆచరించి వుండాలనడం విడ్డూరం అని తులసి రెడ్డి అన్నారు. మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మస్తాన్ వలి మాట్లాడుతూ "వక్ఫ్ బిల్ ముస్లిం సంపద దోచుకునే దురుద్దేశం తో బీజేపీ పార్టీ రాజ్యాంగ విరుద్ధంగా చేస్తున్న కుట్ర అని అన్నారు. విశాఖ ప్రాంతంలోని గిరిజన ప్రాంతంలో సంపదను దోచుకునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుంది అని అన్నారు. అటవీ ప్రాంతాలను ధ్వంసం చేస్తూ అవసరం లేని చోట్ల కూడా రోడ్ల నిర్మాణం అక్రమంగా చేస్తున్నారు అని అన్నారు. డిసిసి అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ సూపర్ 6 హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు తిరకపల్లి నాగలక్ష్మి, ఒంగోలు నియోజకవర్గ కోఆర్డినేటర్ బిఆర్ గౌస్, సంతనూతలపాడు కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్, జిల్లా కెకెసి అధ్యక్షులు ఉంగరాల శ్రీను, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మన్నాం ప్రసన్న రాజు, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు టి సుధీర్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రసూల్, గోరంట్ల కోటేశ్వర రావు, బొడ్డు సతీష్, పిల్లి వేంకటేశ్వర రెడ్డి, కాకర్ల వేణు, పెయినం మధు, దాసరి సతీష్ పాల్గొన్నారు.

